గోతెలుగు.కామ్

చక్కటి కుటుంబ వార పత్రిక

# ఏప్రిల్2017
# కథలు




కామేశం , రామేశం స్నేహితులు.బాగా చదువుకుని బి.ఏ పాసయ్యారు.మధ్యతరగతి కుటుంబికులు ఐనందున పైచదువులు చదువలేక ఉద్యోగంకోసం ప్రయత్నాలు మొదలెట్టారు.ఎన్ని ఇంతర్వ్యూల కెళ్ళినా ఉద్యోగాలు దొరకలేదు. ఎం.ఏ , ఎం.సి.ఏ ఇంకా పెద్ద చదువులున్న వారికే ఉద్యోగాలు లేక ఊరికే ఉండగా తమకు కేవలం బి.ఏ తో ఏం ఉద్యోగం దొరుకు తుందో అర్ధంకాక,తిరిగి తిరిగి దేవాలయం అరుగు మీద కూర్చున్నారు ఇద్దరూ .

" ఏం దేవుడురా రామేశం?ఉన్న వారికే అన్నీ ఇస్తాడు, పైచదువులు చదువుదా మంటే డబ్బులేదు, చదివిన చదువుకు ఉద్యోంగం రాదు, దేవుడు కఠినుడురా!"అన్నాడు కామేశం దేవుడి మీద కోపంతో .

" ఔనురా ! మొక్కులు మొక్కే వారికే కోర్కెలు తీరుస్తాడు , మనలాంటి హుండీలో రూపాయైనా వేయలేని వారిని ఆయనెందుకు చూస్తాడురా? " అన్నాడురామేశం. ఎవరెవరు ఏ ఏ మొక్కులు మొక్కితే వారి కోర్కెలు ఎలా తీరాయని చెప్పా రో ...ఇద్దరూ గుర్తు చేసుకుని చెప్పుకోసాగారు.

ఇంతలో సాయంకాలం కాగా పూజారి గుడి తలుపులు తీయను వచ్చి వారి మాటలన్నీ విన్నాడు.

" బాబూ ! మీ మాటలు విన్నాను.      రెండు కప్పల కధ ఒకటి చెపుతా వినండి. --..........

' ఒక పల్లెలో ఒక రైతు ఇంట్లో పది పాడి ఆవులుండేవి, అవి పుష్కలంగా పాలిచ్చేవి.రైతు భార్య అమ్మినన్ని పాలు అమ్మి మిగిలిన పాలను కాచి పెద్ద బాన నిండా తోడుపెట్టి , ఆ పెరుగును మరునాడు చిలికి వెన్న దాచి , నెయ్యి చేసి అమ్మేది.      ఆ పాలు , పెరుగు వాసనకు ,క్రిందపడ్డ వెన్న తినను చీమలు ఆ ఇంట్లో చేరేవి.      ఆ చీమలకోసం కప్పలు రాత్రిపూట ఇంట్లో దూరి దొరికినన్ని చీమలను తిని విందు చేసుకుని వెళ్ళేవి.

ఒక రోజున రెండుకప్పలు ఆపెరుగు బాన వద్ద చీమలను తింటూ ఎగిరి పొరబాటున ఆపెరుగు బానలో పడిపోయాయి. అవి బయట పడే దారిలేక తమ దురదృష్టాన్ని తిట్టుకుంటూ, సహాయం చేయని దేవుని తిట్టుకుంటూ,గాలి ఆడక చనిపోయే స్థితికి రాగా,మొదటి కప్ప " మనం ఎగిరి బయట పడే ప్రయత్నం ఎందుకు చేయకూడదు?" అని ఎగర సాగింది.

రెండోకప్ప " ఇంత ఎత్తైన బాన నుండి ఈ చిక్కని పెరుగులో అడుగున ఉన్న మనం పైకెగరడం సాధ్యంకాదు వృధా ప్రయాస తప్ప, కరుణ లేని దేవుడు , మనల్ని ఇలా పడేసాడు." అంటూ దుఃఖిస్తూ ఏడ్చి ఏడ్చి మరణించింది.

మొదటి కప్ప చస్తే చస్తాను, ఎటూ చచ్చే దాన్ని నా ప్రయత్నం నేనెందుకు చేయకూడ దనుకుని ఆపెరుగు బానలో పై పైకి ఎగుర సాగింది.అలా ఎగరగా ఎగరగా ఆ పెరుగు ద్రవించి మజ్జిగగా మారగా, దానిలోని మీగడ వెన్న ముద్ద గామారింది. కప్పఆ పెద్దవెన్న ముద్ద మీద కూర్చుని క్రిందికి దూకి ప్రాణం కాపాడుకుంది.

మన ప్రయత్నం చేయకుండానే దేవుని దూషించి పాపం మూట కట్టుకోడం తప్పుబాబూ! మీరు చదువు కున్నారు , తెలివి తేటలున్నాయి,శ్రమ చేయగల చావ ఉంది. మీరు ఆ కప్పకంటే ఉత్తములని నమ్ముతున్నాను.ఈ ఊర్లోని గుడుల్లో కొట్టేకొబ్బరికాయాల పీచు,డిప్పలు రోడ్లవెంట పడి      వాతావరణ కాలుష్యం కలిగిస్తున్నాయి కదా! వాటిని ఉపయోగించి పనికొచ్చేవస్తువులు చేయించి అమ్మే ప్రయత్నం ఎందుకు చేయకూడదు?" అని చెప్పి పూజారి తన పని మీదవెళ్ళి పోయాడు.

రామేశం, కామేశం తెలివి తెచ్చుకుని ఆఊర్లోని కొబ్బరిపీచు, గుడుల్లోని కొబ్బరి డిప్పలు సేకరించి పట్నంలో అమ్మి      , మెల్లిగా వాటితో డోర్ మ్యాట్స్, గోడలపై అలంకారవస్తువులు ,కొబ్బరి తీసిన డిప్పలతో      డెకరేటివ్ పీసెస్      తయారుచేసే కుటీరపరిశ్రమ      ప్రారంభించి,వ్యాపారం వృధ్ధి కాగా ఇంకా అనేక మందికి ఉపాధికల్పించి , వ్యాపారాభివృధ్ధిచేసుకుని , వివాహాలు

చేసుకుని పిల్లాపాపలతో హాయిగా జీవించసాగారు..

ఎవర్ని వారు ఉద్ధరించుకునే ప్రయత్నం చేయందే , తమ శక్తి యుక్తులను ఉపయోగించనిదే దేవుడైనా ఎలా సహకరిస్తాడు?

నీతి:- ఎవరి ప్రయత్నం వారు చేస్తే నే ఆపైన దేవుని సహాయం లభిస్తుంది.




ఆదివారం ఫిబ్రవరి 24 ప్రొద్దుట అరుణ నిద్ర లేవగానే ఆ వేళ తన కొలీగ్ రమ్య మ్యారేజ్ రెసెప్షన్ కి వెళ్ళాలన్న సంగతి గుర్తుకు వచ్చింది. తాను తయారయిన తరువాత కూతురిని, భర్తని లేపుదామని, స్నానం చేసి బట్టలు కట్టుకుని, ఏ నగలు పెట్టుకోవాలో నిర్ణయించడం కోసం స్టీల్ బీరువాలో లాకర్ తెరిచింది.అందులో నగలు పెట్టెలు మూడూ కనపడక పోవడంతో ఒక్క మాటు ఆమెకి ఏమీ అర్ధంకాలేదు. తాను బ్యాంకు లాకర్ లో తిరిగి పెట్టినట్టు గుర్తు లేదు. జనవరి 18న కూతురు పుట్టిన రోజు సందర్భంగా కత్రియా హోటల్ లో ఫంక్షన్ పెట్టారు. ఆ రోజు పెట్టుకోవడానికి బ్యాంకు లాకర్ నుంచి తెచ్చిన నగలు మళ్ళీ బ్యాంకులో పెట్టలేదు. ఎప్పటికప్పుడు బ్యాంకులో పెట్టేద్దామనుకుంటూనే అశ్రద్ధ చేసింది. బహుశా కళ్యాణ్ ఏమైనా పట్టుకెళ్లి పెట్టాడేమోనని గబ గబా వెళ్లిభర్తని లేపి అడిగింది. "ఏమిటి పొద్దున్నే గొడవ?" అంటూ లేస్తూ అతను ఏమిటనిఅడిగాడు విషయం అర్ధం కాక. "బీరువా లాకర్ లో నగలు పెట్టెలు లేవు నువ్వుఏమయినా బ్యాంకు లో పెట్టావా ?" అంది ఆతృతగా. ఆమెకి మనసులో భయంగానే ఉంది. ఎందుకంటే అతను ఎప్పుడూ బ్యాంకు లాకర్ ఆపరేట్ చేయడు.

" సరిగ్గా చూశావా? నేను బ్యాంకులో పెట్టడమేమిటి?" అంటూ లేచి వచ్చాడు బీరువా దగ్గరికి.

ఇద్దరూ కలిసి మొత్తం బీరువా మధ్య అరలో ఉన్న లాకర్, బీరువాలో మిగతా ఆరలూ లో ఉన్న అన్ని వస్తువులూ ఇవతలికి తీసి చూశారు. చిన్న వస్తువులు ఏమీ కాదు కదా. ఆమె నగలు పెట్టిన మూడు బాక్స్ లు ఉండాలి. ఒక్కటీ లేదు.

ఏడుపుకు తక్కువగా ఉంది ఆమె పరిస్థితి. పుట్టిన రోజు ఫంక్షన్ నుంచి వచ్చిన తరువాత బ్యాంకు లో పెడదామని అనుకుంటూనే అశ్రద్ధ చేసింది. అదే విషయం కళ్యాణ్ కి చెప్పింది.

" ఆశ్చర్యం గా ఉందే! మరి ఏమయినట్టు? ఇద్దరి మనసులూ పరిపరి విధాలా పోతూ ఉంటె ఆలోచనలో పడ్డారు

**************

అరుణ, సాయిరాంల వివాహమయి పది సంవత్సరాల పైన అయింది. ఇద్దరూ సాఫ్ట్ వెర్ ఉద్యోగులు. ఒక కూతురు పుట్టిన తరువాత మళ్ళీ పిల్లలు పుట్ట లేదు . వాళ్ళ సంసారంలో పొరపచ్చాలు ఏమీ లేకపోయినా, ఆర్ధిక వ్యవహారాలలో మాత్రం ఇద్దరూ భిన్న ధృవాలు. సంపాదించిన డబ్బును ఎక్కువ రిస్క్ తీసుకోకుండా దాచుకోవాలని అరుణ అభిప్రాయం. సాయిరాం మటుకు, సంపాదించిన డబ్బును తెలివితేటలతో వృద్ధి చేసుకోవాలనీ అతని అభిప్రాయం. వీటి దృష్ట్యా జరిగినదేమిటంటే అరుణ తను పొదుపు చేసిన మొత్తాన్ని బంగారంలో పెడితే, సాయరాం స్టాక్ మార్కెట్ లో పెట్టాడు. అతనికి కంపెనీల పని తీరు స్టడీ చేయడం చదువుకున్నప్పటి నుంచి అలవాటు. దాని దృష్ట్యా అతను రిస్క్ తీసుకోకుండా బాగానే సంపాదించాడు. అరుణ మటుకు ఆమె పొదుపు చేసినదంతా బంగారం లో వివిధ వస్తువుల రూపంలో కొనిపెట్టుకుంది. ఎప్పుడయినా పెళ్ళిళ్ళకి, వాటికి బయటకు తీసినా, తన నగలన్నీ ఎప్పుడూ బ్యాంకు లాకర్ లోనే పెడుతుంది. ఈ మాటు తీసినపుడే ఏదో ఒకటి అడ్డం వచ్చి తీసినవి మళ్ళీ లాకర్ లో పెట్టడానికి. జాప్యం జరిగింది. డైమండ్ నేక్లేసులు, మిగతా పెద్ద ఆభరణాలు అన్నీ కలిపి పదిహేను ఇరవై లక్షలు విలువ ఉంటుంది

*******

ఆలోచనల లోంచి తేరుకుని కళ్యాణ్ అన్నాడు. ఏదో జరిగింది. నగలు మన చేతులు దాటి పోయాయి. అది ఎలా జరిగిందో చాలా ఆశ్చర్యంగా ఉంది.

ఒక ఫ్లోర్ కి రెండు ఫ్లాట్స్ చొప్పున నాలుగు అంతస్తుల భవనం లో ఉంది వాళ్ళ ఫ్లాట్ కళ్యాణ్ ఫ్లాట్ నాలగవ అంతస్తు లో ఉంది. వాళ్ళ ఫ్లాట్ కి ఎదురుగా ఉన్న రెండో ఫ్లాట్ లో ఉన్న దివాకర్, అతని భార్య రజని బ్యాంకు ఉద్యోగస్తులు. అరుణ, కళ్యాణ్ ల మాదిరే వాళ్ళు పూర్తిగా ఇంట్లో ఉండేది ఆదివారాలు మాత్రమే. కళ్యాణ్ మనసు లో అనేక రకాల ఆలోచనలు వచ్చాయి. మొదటి అతని ఆలోచన పనిమనిషి రంగమ్మ మీదకి పోయింది. ఆమే ఒక్కత్తే వాళ్ళ ఇంట్లో అన్ని గదుల్లోకి వెళ్లి పని చేస్తూ ఉంటుంది. అయిదేళ్ల నుంచి పని చేస్తోంది. ఎప్పుడయినా డబ్బు కానీ, విలువయిన వస్తువులు కానీ ఇల్లు ఊడిచే సమయంలో ఆమె చూస్తే వాటిని ఆమె ఎప్పుడూ అరుణకు ఇవ్వడం కద్దు. భర్త అకాల మరణంతో ఇద్దరు పిల్లలిని కష్టపడి చదివించుకుంటోంది. మిగతా వాళ్లు ఎవరూ- అంటే పాలు పోసే రాజమ్మ, సెక్యూరిటీ వాళ్ళు ఎవరూ లోపలికి రావడం ఉండదు. ఇద్దరికీ, అన్ని నగలూ రంగమ్మ కాజేసిందని అనుకోవడానికి మనసు రావడం లేదు. ఇద్దరికీ, నగలు ఏమయిపోయాయన్న విషయం అంతు పట్టకుండా పోయింది.

ఒక గంట తరువాత కళ్యాణ్ అన్నాడు. "మనం పోలీస్ కంప్లైంట్ ఇచ్చేస్తే మంచిది" వాళ్ళు పట్టుకోదలుచుకుంటే అయిదు నిమిషాలలో పట్టేస్తారు అన్నాడు.

"మామూలుగా కంప్లైంట్ ఇస్తే వాళ్ళు శ్రద్ధ వహిస్తారని నాకు అనిపించటం లేదు. ఏదయినా గట్టి రికమెండేషన్ లేకుండా వాళ్ళు పట్టించుకోరు" అంది ఆలోచిస్తూ అరుణ. ఆమెకి తన క్లాస్ మేట్ సుగుణ గుర్తుకు వచ్చింది. సుగుణ వాళ్ళ నాన్నగారు చాలా సీనియర్ పోలీసు అధికారి. చాలా నిజాయతీ ఆఫీసర్ అని పేరు. ఇద్దరూ కలిసి వెంటనే సుగుణ కి ఫోన్ చేసి వాళ్ళ ఇంటికి వెళ్లి కలిశారు. వివరాలు చెప్పి సహాయం చేయమని అడిగారు. వెంటనే సుగుణ వాళ్ళ ఇద్దర్నీ తీసుకుని ఆమె తండ్రి అర్జున్ రావు గారి దగ్గరికి తీసుకు వెళ్ళింది . ఆయన మొత్తం అంతా విని చెప్పినదేమిటంటే అరుణ వాళ్ళని వెంటనే వాళ్ళ ఇల్లు ఏకే నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో ఉంది కాబట్టి ముందు అక్కడికి వెళ్లి రిపోర్ట్ ఇమ్మన్నారు. ఆ స్టేషన్ కి ఫోన్ చేసి అక్కడ సీఐ తో మాట్లాడారు.

మామూలుగా కాకుండా వేరే ఒక స్పెషల్ ఆఫీసర్ ని కేసుకు అప్పగిస్తానని ధైర్యం చెప్పి పంపించారు ఆయన.

******

కశ్యప్, ఐపీఎస్ ద్వారా సెలెక్ట్ అయిన పోలిసు ఆఫీసర్. జఠిలమయిన కేసులు భేదించడంలో అతనికి పోలిసు శాఖ లో మంచి పేరుంది . అతనికి అర్జున రావు గారంటే వ్యక్తిగతంగా చాలా గౌరవం. అందుకే ఆయన దగ్గరనుంచి మెసేజ్ రాగానే వెళ్లి కలిశాడు. ఆయన వివరాలు చెప్పి, సీఐ లెవెల్ లో ఛేదించలేక పోతే, కశ్యప్ ని వ్యక్తిగతంగా ఇన్వెస్టిగేట్ చేసి వస్తువులని రాబట్ట మన్నారు. కశ్యప్ వెంటనే రంగం లోకి దిగి ఏకే నగర్ సీఐ ని ప్రాధమిక విచారణ చేసి రిపోర్ట్ ఇవ్వమని ఆదేశించాడు. అతనికి స్టేషన్ లెవెల్ లో ఉన్న అధికారుల మీద నమ్మకం ఉంది. సాధారణంగా వాళ్లకున్న అనుభవంతో, మరీ జటిలమయితే తప్ప రెండు మూడు రోజులలో ఛేదించడం జరుగుతుంది. అందుచేత వాళ్ళ ప్రయత్నాలు చూసి అవసరమయితే తాను రంగం లోకి దిగుతానని అర్జున రావు గారికి చెప్పాడు.

రెండు రోజుల తరువాత కశ్యప్ కి సీఐ మురళి ఫోన్ చేసి చెప్పిన వివరాలు అంత ప్రోత్సాహకరం గా లేవు. వాళ్ళు సేకరించిన సమాచారం బట్టి, బయట నుంచి ఎవరూ బ్రేక్ చేసి లోపలి వచ్చిన దొంగతనం కాదు కాబట్టి అనుమానితుల్ని లిస్ట్ చేసుకుని వాళ్ళు విచారణ జరిపారు. పని మనిషి రంగమ్మ, పాలు పోసే రాజమ్మ, సెక్యూరిటీ వాళ్ళు, చేసినట్టు సూచనలు ఏమీ లేవు. పక్క ఫ్లాట్ లో ఉన్న దివాకర్, అతని భార్య రజని లను కూడా ప్రశ్నించడం జరిగింది. వాళ్ళు చేసే అవసరం కానీ, అవకాశం కానీ కనపడలేదు. వాళ్ళు మామూలు బ్యాంకు ఉద్యోగులలాగే గౌరవ ప్రదమయిన వాళ్ళ లాగే తేలుతోంది. ఆఖరికి కళ్యాణ్ గురించి కూడా కొంచెం రహస్య విచారణ జరపడం జరిగింది. అతనికేమయిన వివాహేతర సంబంధాలు ఏమన్నా ఉన్నాయా? ఉంటె బహుశా అందు నిమిత్తం నగలు మళ్లించడం ఏమయినా జరిగిందా అని విచారించారు. కానీ అతను చాలా పెద్ద మనిషనీ, వాళ్ళిద్దరిదీ అన్యోన్య దాంపత్యమే కానీ అనుమానించదగ్గదేమీ లేదనీ తెలిసింది. మొత్తానికి తేలిందేమిటంటే సీఐ మురళిస్థాయిలో ఫలితాలేమీ రాబట్టలేక పోయారు. మొత్తం అంతా ఇంకా మిస్టరీ గానే ఉంది. అదే విషయం అర్జునరావు గారికి చెప్పి, తాను వెళ్లి పెర్సనల్ గా విచారణ చేపడతానని కశ్యప్ చెప్పాడు. ఆలస్యం చేయవద్దని, నగలు చేతులు మారితే తిరిగి రాబట్టడం కష్టమవుతుందని అర్జున రావు గారు మళ్ళీ నొక్కి చెప్పారు.

ఆ సాయంత్రమే కశ్యప్ కళ్యాణ్ కి ఫోన్ చేసి ఇద్దరినీ ఇంటి దగ్గర ఉండమని, వాళ్ళ ఫ్లాట్ కి వెళ్ళాడు. అరుణ ఎక్కడ నగలు పెట్టిందో ఆ స్టీలు బీరువా, దాని ఒక అర లో ఉన్న సేఫ్ పరిశీలించాడు. ఆ రెండింటి తాళం చెవులు మామూలుగా ఎక్కడ పెడుతున్నది కనుక్కున్నాడు. బీరువాది, లోపల సేఫ్ దీ రెండు చెవులూ కూడా ఒకరింగ్ కి పెట్టి అవి అలమైరా పైన ఉన్న పేపర్ కింద పెట్టడం జరుగుతోందని అరుణవివరించింది. ఇంటి మెయిన్ గుమ్మం లాక్ పరిశీలించాడు. అదీ గాడ్రెజ్ లాక్కాదు కానీ, ఆ లాక్ గట్టి గానే ఉంది. దాని చెవులు ఇద్దరి దగ్గరా చెరి ఒకటి ఉంటాయనీ, కానీ ఇంటిలో రాగానే తలుపు తెరిచి పక్క గోడకి ఉన్న బోర్డుకి తగిలిస్తామనీ చెప్పారు. ఎవరి మీదయినా వాళ్లకి అనుమానముందా అని కశ్యప్ గుచ్చి గుచ్చి అడిగాడు. అది వరకు సీఐ మురళి విచారణలో చెప్పినట్టే వాళ్లకి ఎవరి మీదా అనుమానం లేదని చెప్పారు.

" మీరు ఎప్పుడు ఆఖర్న చూశారు నగలిని?" అరుణ కేసి చూసి అడిగాడు

" జనవరి 18న మా అమ్మాయి     పుట్టిన రోజుకి తీసి,     మళ్ళీ అదే రోజు బీరువాలో సేఫ్ లో పెట్టానని చెప్పింది" అరుణ. మళ్ళీ ఎదో గుర్తుకు వచ్చి     మూడో రోజు అంటే జనవరి 20 న మెళ్ళో ఒక గొలుసు ఉండిపోతే దానిని కూడా నగల పెట్టె లోపెట్టడానికి సేఫ్ తెరిచానని అప్పుడు అన్నీ ఉన్నాయనీ చెప్పింది. అంటే ఆఖరి సారి చూసింది జనవరి 20 న.     ఆ తరువాత బీరువా తెరిచినా సేఫ్ తెరవ లేదనీ చెప్పింది

" జనవరి 20 తరువాత ఎవరయినా బంధువులు మీ ఇంటికి వచ్చారా? వస్తే వెంతనే వెళ్లి పోయారా? కొన్నాళ్ళు ఉన్నారా?" అడిగాడు కశ్యప్

"మా మరిది రాజా ఒక రోజు వచ్చి, అదే రోజు వెళ్లి పోయాడు"

"అది ఏ రోజో గుర్తు ఉందా?" అన్నడు కశ్యప్ కళ్యాణ్ కేసి చూసి

కళ్యాణ్ కొంచెం చిరాగ్గా " వాడు రిపబ్లిక్ డే నాడు నరసాపూర్ లో వచ్చి అదే రోజు మధ్యాహ్నం     ఫ్లయిట్ కి ఢిల్లీ వెళ్లి పోయాడు. మరునాడు ఆఫీసు కి అందుకోవాలని. వాడిని మీరు అనుమానించక్కర లేదు " అన్నాడు కశ్యప్ తో కొంచెం నిష్టూరంగా.

" అనుమానించడం లేదు. అతని పేరు, పనిచేసే ఆఫీసు ఇవ్వండి. అతన్ని ఏమీ ప్రశ్నించం రికార్డ్ కోసం కావాలి" అన్నాడు కశ్యప్. కళ్యాణ్ వివరాలు రాసి ఇచ్చాడు

" అతను కాకుండా ఇంకెవరయినా వచ్చారా?"     అన్నాడు కశ్యప్ మళ్ళీ అరుణ కేసి చూసి

" మా పిన తల్లి గారి అబ్బాయి కారుణ్య వచ్చి రెండు     రోజులు ఉండి     వెళ్ళాడు. వాడు రాజమండ్రి నుంచి ఇంటర్వ్యూ కోసం వచ్చి మళ్ళీ వెళ్లి పోయాడు. బ్యాంకులో సెలెక్ట్ అయ్యాడు. మళ్ళీ చేరడానికి వస్తాడు" అంది అరుణ

" అతని వివరాలు కూడా ఇవ్వండి" అన్నాడు. అంత     క్రితమే రాజా విషయం లో చెప్పాడు కాబట్టి ఇంకేమీ ప్రశ్నించకుండా వివరాలు రాసి ఇచ్చింది అరుణ.

కశ్యప్ ఫ్లాట్ అంతా తిరిగి చూశాడు. ఫ్లాట్ కి రెండు వైపుల మాత్రమే బాల్కనీ లు ఉన్నాయి. కింది నుంచి ఎవరయినా బాల్కనీ ద్వారా లోపలి వచ్చే అవకాశం పరీక్షించాడు . నాలగవ అంతస్తు కాబట్టి, డ్రైనేజ్ పైపులు పట్టుకుని పైకి ఎక్కాలి తప్ప వేరే మార్గం లేదు.

" మీకు ఏమీ అంతు చిక్కనట్టు లేనట్టుందే?" అన్నాడు కళ్యాణ్ నిరుత్సాహంగా

" కొంచెం మిస్టరీ గా నే ఉంది. కానీ ఎవరో వచ్చి తీసుకు వెళ్లి ఉండాలి కదా? లేక పోతే ఎలా మాయమవుతాయి?. మీరు అధైర్య పడకండి. మీ వస్తువులు మీకు చేర్చేబాధ్యత నాది" అన్నాడు కశ్యప్ వెళ్ళడానికి లేస్తూ

అతన్ని సాగనంపడానికి గుమ్మం దాకా వచ్చారు ఇద్దరూ. అప్పుడే దివాకర్, రజని వాళ్ళ ఫ్లాట్ తలుపు తెరుచుకుని ఎంటర్ అవుతున్నారు. వీళ్ళని చూసి ఆగారు."ఇంకా ఏమీ దొరక లేదా అండీ ?" అన్నాడు దివాకర్ . కళ్యాణ్ కేసి చూసి. "ఇదిగో వీరే ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు" అన్నాడు కళ్యాణ్, కశ్యప్ ని పరిచయం చేస్తూ

" మళ్ళీ వచ్చినప్పుడు కలుస్తాను" అని దివాకర్ కి షేక్ హ్యాండ్ ఇచ్చి వెళ్ళిపోయాడు కశ్యప్.

*****

ఆఫిస్ కి రాగానే ఇంటెలిజెన్స్ డిపార్ట్ మెంట్ ఫ్రెండ్ కార్తీక్ కి ఫోన్ చేసి కళ్యాణ్ తమ్ముడు రాజా గురించి, అరుణ కజిన్ కారుణ్య గురించి వివరాలు ఇచ్చి పరోక్షం గా సమాచారం సేకరించామన్నాడు.. ఏదయినా అనుమానాస్పద విషయం ఉంటె పాస్ ఆన్ చేయమన్నాడు. కార్తీక్ తో మాట్లాడిన తరువాత అతను మొత్తం కేసు రివ్యూ చేసుకుంటే అతనికి ఏమీ అంటూ పట్టలేదు, బయటి నుంచి ఎవరూ బ్రేక్ చేసుకురాలేదు. ఇంటికి వచ్చిన వాళ్ళు కానీ, పని మనిషి కానీ చేసే అవకాశం కనపడటల్లేదు. ఎదో ఒక దారి ఉండాలి అని కొంచెం తీక్షణం గా ఆలోచిస్తోస్తూ ఉండి పోయాడు

మళ్ళీ ఫ్లాట్ కి వెళ్లి పరిశీలించాలి అనుకున్నాడు.

********

కశ్యప్, మరునాడు సాయంత్రం కళ్యాణ్ కి ఫోన్ చేసి ఆరు గంటలకు వస్తున్నట్టుచెప్పాడు. అప్పటికి ఇంటికి చేరుకోవడానికి ప్రామిస్ చేశాడు కళ్యాణ్.

కశ్యప్ అక్కడికి చేరుకున్న రెండు నిముషాలకి కళ్యాణ్ వచ్చాడు. తలుపులు తీసి కశ్యప్ ని లోపలికి ఆహ్వానించాడు. కశ్యప్ లోపలికి వచ్చి సేఫ్ ఉన్న బీరువా దగ్గరికి వెళ్లి పరిశీలించి వెనక్కి తిరిగేటప్పటికీ, అప్పుడే వచ్చిన దివాకర్ తలుపులు తీసుకుని వాళ్ళ ఫ్లాట్ లో ప్రవేశించడం, కళ్యాణ్ వాళ్ళగుమ్మం లోంచి కనపడింది. వాళ్ళ ఫ్లాట్ లో గుమ్మం ఎదురుగా సోఫా కనపడటం తో ఆలోచిస్తూ అటు నడిచాడు. కశ్యప్ ని చూసి లోపలికి ఆహ్వానించాడు దివాకర్. గుమ్మానికి ఎదురుగా ఉన్న సోఫా లో కూర్చున్నాడు కశ్యప్. అక్కడ నుంచి చూస్తే కళ్యాణ్ వాళ్ళ ఫ్లాట్ లోని బీరువా కనపడటం గమనించాడు. ఇదేమయినా సూచిస్తోందా పరిశీలించాలి అని మనసు లో నోట్ చేసుకున్నాడు.

. ఇంతలో రజని వచ్చి పలకరింపు గా నవ్వి లోపలి వెళ్లి కాఫీ తెచ్చింది. దివాకర్ కూడా కూడా వచ్చి కూర్చున్న తరువాత " మీ ఇంటికి చుట్టాలు ఎవరయినా వస్తూ ఉంటారా?" అని అడిగాడు కాఫి తీసుకుంటూ

" ఆయన తరఫున వచ్చే వాళ్ళు చాల తక్కువేనండి. అప్పుడప్పుడు కోర్టు పని మీద మా మేనమామ వస్తూ ఉంటాడు మా ఊరి నుంచి. వచ్చినా ఒకటి రెండు రోజుల కంటే ఉండడు. కానీ ఆయన ఈ మధ్య అనారోగ్య కారణంగా మూడు నెలలయింది వచ్చి.

" ఈ మధ్య అంటే క్రిందటి నెలలో కానీ, ఈ నెలలో కానీ ఎవరయినా వచ్చారా?" అన్నాడు కశ్యప్. అలా ఎందుకు అడుగుతున్నాడో వాళ్ళు గ్రహించారు

ఆ మధ్యన మా పిన తల్లి గారి భర్త, మా బాబాయి బంగారయ్య వచ్చారండి. కాని వచ్చి ఒక పూట మాత్రమే ఉన్నారు, భీమవరం లో ఉన్న మా బ్యాంకు బ్రాంచ్ లో ట్రాక్టర్ లోను ఇప్పించమని అడగడానికి వచ్చారు. నేను ఫోను లో మాట్లాడి వాళ్లకి చెబుతాను అంటే, ఆ వేళ భోం చేసి వెళ్ళి పోయారు " వివరించింది రజని

" ఏ తేదీన వచ్చారో చెప్పగలరా?" అన్నాడు కశ్యప్

"సంక్రాతి పండగలు వెళ్లిన తరువాత అనుకుంటా. ఏ తేదీ అంటే? అని కొంచెం ఆలోచించి జనవరి 19 న అనుకుంటా. ఎందుకంటే ప్రతి నెలా మేము మార్గదర్శి చిట్ పేమెంట్ ఆ రోజు చేస్తాము. ఆ వేళ మా బాబాయి ఉండగా ఏజెంట్ మూర్తి గారు వచ్చి చెక్కు పట్టుకు వెళ్లారు" అంది రజని

" సరే మంచిదండి. థాంక్స్ ఫర్ ది కాఫీ" అని లేచి కశ్యప్ వాళ్ళ ఫ్లాట్ లో ప్రవేశించాడు. అప్పటికి అరుణ కూడా వచ్చింది.

మీరు ఆఖరున చూసింది జనవరి 20న కదా ? అందులో సందేహం లేదు కదా? అన్నాడు ఎదో మనసులో కంపేర్ చేసుకుంటూ

" ఏమీ సందేహం లేదు 20న చూశాను" అండి అరుణ

కశ్యప్ లేచి "మీ బీరువా తాళాలు అంటే మెయిన్ బీరువా తాళం, లోపల సేఫ్ తాళం నాకుఒక మాటు ఇవ్వండి. మీ మెయిన్ డోర్ తాళాలు రెండూ కూడా ఇవ్వండి. రేపు ప్రొద్దుటే మా జవాన్ తెచ్చి మీకు ఇచ్చేస్తాడు. మీకు ఇబ్బంది లేకుండా"అన్నాడు

ఎందుకో అర్థం కాక పోయినా, అన్ని తాళాలూ ఒక కవర్ లో పెట్టి ఇచ్చాడు కళ్యాణ్. .

వాళ్ళిద్దరికీ మళ్ళీ ధైర్యం చెప్పి వచ్చేశాడు కశ్యప్.

**********

ఒక పది హేను రోజులు గడిచిన తరువాత అరుణ, సుగుణ కి ఫోన్ చేసి, కశ్యప్ రావడం వివరాలు సేకరించడం మొదలైన విషయాలు అన్నీ చెప్పింది. పదిహేను రోజులయిందనీ ఇంకా ఆయన దగ్గర్నుంచి వార్త ఏమీ లేదని చెప్పింది. ఒక గంట తరువాత సుగుణ ఫోన్ చేసి, డాడీ తో మాట్లాడానని, కశ్యప్ అదే పనిలో ఉన్నాడనీ, ప్రస్తుతం ఊళ్ళోలేడనీ చెప్పింది.

మరో పది రోజుల తరువాత కశ్యప్ దగ్గర నుంచి ఫోన్ వచ్చింది. నగలు దొరికాయని అర్జెంటు గా బయలు దేరి భీమవరం రమ్మని.

వచ్చేటప్పుడు దివాకర్, రజనీలను కూడా తీసుకు రమ్మని చెప్పాడు. దివాకర్ తోఅప్పటికే మాట్లాడానని చెప్పడంతో వాళ్ళు కూడా వస్తారని చెప్పాడు.కశ్యప్ ఇచ్చిన డైరెక్షన్స్ బట్టి భీమవరానికి దగ్గరలో ఉన్న వీరవాసరం లో బంగారయ్య గారి ఇల్లు చేరుకున్నారు నలుగురూ. ముందు హాలులో బంగారయ్య గారు, ఇంకో పెద్దమనిషి కూర్చున్నారు. పక్కన ఇద్దరు పోలీసు కానిస్టేబుల్స్ కూర్చున్నారు. అక్కడే ఉన్న కశ్యప్ వీళ్లు రాగానే లోపలికి నడవమన్నాడు .లోపల పెద్ద గది లో రజని వాళ్ళ పిన్ని అనసూయమ్మ గారు మెల్లిగారోదిస్తున్నారు. ఏమయిందో అర్థం కాక రజని పిన్ని దగ్గరికి వెళ్లి ఆమెని ఓదార్చడానికి ప్రయత్నించింది, విషయం ఏమిటో తెలియక పోయినా.

కశ్యప్, లోపలి వచ్చిఅరుణ, కళ్యాణ్ లను దృష్టి లో పెట్టుకుని చెప్పడం మొదలు పెట్టాడు.

బంగారయ్య గారు వీరవాసరంలో మంచి పేరున్న మోతుబరి. పిల్లలు లేరు. గత రెండు మూడుసంవత్సరాలుగా సంక్రాతి పండగలకు ఆ ప్రాంతాలలో ఆడే కోడిపందాలలో ఓడిపోవడంవల్ల తన పేరా ఉన్న భూమిని కొంత అమ్మేసు కోవడం, కొంత తనఖాల పాలు చేయడంజరిగింది. ఆయన పేరున ఇంకా ఆస్తి లేకపోవడంతో, అనసూయమ్మ గారికి పసుపు కుంకుమ కింద వచ్చిన భూమి, ఆమె పేరున ఉన్నది, కూడా తనఖా పెట్ట దానికి ఆమెని ఒత్తిడిచేయడం జరిగింది. ఆమె అందుకు ఒప్పుకోక పోవడంతో ఆయన చిక్కులలో పడ్డారు .మొన్న జరిగిన పోటీలలో ఆయన మాణిక్యం అనే కోడిపందాలు నడిపే వ్యక్తికి భారీ గారుణ పడ్డారు. అతని ఒత్తిడి ఎక్కువ అవడంతో పరిచయస్తుల దగ్గర ప్రయత్నిద్దామని హైదరాబాద్ వచ్చారు.

అందు కోసమే దివాకర్, రజనీల ఇంటికిజనవరి 19న వచ్చారు. ట్రాక్టర్ లోన్ సంగతి అక్కడకక్కడ తోచినది చెప్పినది మాత్రమే. ఇంతలో మార్గదర్శి ఏజెంట్ రావడంతో, బాగా బతికిన మనిషి కాబట్టి అతని ఎదురుగాటి డబ్బు అడగడానికి సందేహించారు. కానీ మాణిక్యం ఆయనను భయ పెట్టిన తీరుమనసులో మెదలుతూంటే ఎదురుగుండా ఫ్లాట్ పై ఆయన దృష్టి మళ్లింది. అప్పుడేఎందుకో అరుణ ఆల్ మైరా తెరిచి, మళ్ళీ మూసి తాళం చెవులు అల్ మైరా పైన ఉన్నపేపర్ కింద పెట్టడం చూశారు. ఒక అయిదు నిమిషాలకి, కళ్యాణ్ , అరుణ వాళ్ళపాపని స్కూల్ కు పంపడానికి బిల్డింగ్ కింద దాకా వెళ్ళడానికి ముగ్గురూబయటికి వచ్చి తలుపు దగ్గరగా వేసి లిఫ్ట్ వైపు వెళ్లడం ఆయన చూశారు. ఆయనకీఏదో ఆలోచన వచ్చి హాలులోనే ఉన్నదివాకర్ వాళ్ళ బాత్ రూమ్ లోకి వెళ్లి, సబ్బుని ఒకదాన్ని తడిపి జేబులో వేసుకుని బయటికి వచ్చారు." ఇప్పుడే వస్తానుఅమ్మాయి" అని చెప్పి బయటికి వచ్చి కళ్యాణ్ ఫ్లాట్ లో ప్రవేశించి, బీరువా పైనఉన్న తాళాలకి, గుమ్మం పక్కన తగిలించి ఉన్న ఇంటి తాళానికి సబ్బుకు రెండువైపులా ముద్ర తీసుకుని మళ్ళీ తాళాలు అక్కడ పెట్టేసి బయటికి వచ్చారు. అంత పెద్ద మనిషి అలా ఎందుకు చేశారంటే ఆయన సమాధానం,

మాణి క్యం ఆయనకీ ఆయన భార్యకీ కూడా ప్రాణ భయం పెట్టడంతో ఆయనకి తెగింపు వచ్చి అలా చేశానని చెప్పారు. ఆ తరువాత నాలుగు రోజులకి సబ్బు ముద్రల సహాయంతో తాళాలు తయారుచేసుకుని, రెండు కుటుంబాలూ అఫీస్ టైం లో ఇంట్లో ఉండరు కనుక పని పూర్తి చేసుకువచ్చారు.జనవరి 19న ఆయన దివాకర్ ఇంటికిరావడం, జనవరి 20న అరుణ నగలిని చూశానని ఖచ్చితం చెప్పడంతో, ముందు నాకు ఆయనమీద అనుమానం రాలేదు. కానీ మీ దగ్గర తాళాలు తీసుకున్న తరువాత కెమికల్ అనాలిసిస్ లో సబ్బు ముద్రలు తీసుకుని ఉండవచ్చని ధ్రువీకరణ జరగడంతో, అనుమాన నివృత్తి కోసం టీం ని

పంపించి విచారిస్తే ఆయన గురించి సేకరించిన వివరాలు సరిపోవడం తో ఆయన్ని, ఆయన ద్వారా మాణిక్యాన్ని ప్రశ్నించడంతో అన్నీ బయటపడ్డాయి. నగలు మాణిక్యం దగ్గర నుంచి స్వాధీనం చేసుకున్నాము. బంగారయ్య గారు, బీరువాలో డబ్బు యేమన్నా దొరుకుతుందేమోనని ప్రయత్నించారు కానీ, నగలు అక్కడ ఉన్న సంగతి ఆయనకి ముందుగా తెలియదు అని చెప్పి ముగించాడు కశ్యప్

రజని, కళ్యాణ్ నీ అరుణ నీ బ్రతిమాలింది. మీ నగలు ఎలాగు దొరికాయి కాబట్టి, మా పిన్ని ముఖం చూసయినా బాబాయిని బయట పడేయమని.

కళ్యాణ్, అరుణా కశ్యప్ వైపు చూశారు సలహా కోసం. "మీరు కేసు వెనక్కి తీసుకుంటే ఆలోచించ వచ్చేమో. అర్జున రావు గారితో మాట్లాడి కానీ ఏ సంగతీ చెప్పలేను. మాణిక్యం చేసినది రెండు చట్టాల పరిధిలో నేరం కాబట్టి అతన్ని బుక్ చేయాలి"అన్నాడు కశ్యప్ .




"అమ్మా !సిరి,రాహుల్ విడాకులకు అప్లై చేశారట!"అన్నాడు బయట నుంచి వచ్చిన విజయ్.

"ఎందుకట."అన్నాను.

"ఏముంది!అమెరికా,అమెరికా అని ఊరేగుతారుగా!అక్కడ అందరూఊ అంతేనటగా!"తనకు తెలిసీ తెలియని విషయాన్ని అక్కసుగా వెళ్ళగక్కారు అక్కడే ఉన్న మా అత్తగారు.

మా అబ్బాయి విజయ్ కూడ అమెరికా లోనే ఉంటాడు.మూడు వారాల సెలవులో వచ్చాడు.వాడికి ఇద్దరు పిల్లలు.వాళ్ళ కోసమని నేను మావారు 3,4 సార్లు అమెరికా వెళ్ళాము.ఆవిడ మా దగ్గరే ఉంటుంది.మేము మళ్ళా ఎక్కడ వెళతామో తనెక్కడ ఒంటరిగా ఉండాల్సి వస్తోందో అని ఆవిడ భయం.అందుకే వీలున్నప్పుడల్లా అమెరికాను తిడుతూ ఉంటారు.ఒక్కగానొక్క కూడుకుని అంత దూరం పంపించామని మామ్మల్ని సణుగుతూ ఉంటారు.వాళ్ళ స్నేహితులందరూ వెళ్ళారు తను కూడా వెళ్ళాలని ఉత్సాహ పడ్డాడు.వాడి ఆశల్ని,కోరికను మేము ఎలా కాదనగలం.

సిరి మా బావ గారి అమ్మాయి.పెళ్ళి రెండు సంవత్సరాలే అయ్యింది.రాహుల్ ఎం ఎస్ చేసేటప్పుడే అక్కడ ఒకమ్మాయిని ప్రేమించాడట. తల్లిదండ్రుల బలవంతం తో ఇండియా వచ్చి సిరి మెళ్ళో మూడు మూళ్ళు వేశాడు కాని అక్కడకు వెళ్ళిన దగ్గర్నుంచి నరకం చూపిస్తున్నాడట.అలా జీవితాంతం గడిపేకంటే విడాకులు తీసుకోవడమే మంచిదేమో.

పెద్దావిడ మాటలతో క్రితం సారి మేము అమెరికా వెళ్ళినప్పుడు జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది.

అమెరికాలో ఉన్న వారు చిటికీమాటికీ విడిపోతారనుకోవడం అపోహే.మేము క్రితంసారి అమెరికా వెళ్ళినప్పుడు మా అబ్బాయి మనవరాలి పుట్టినరోజని ఒక ఇండియన్ రెస్టారెంట్ కు తీసుకు వెళ్ళాడు. మేము వెళ్ళిన కాసేపటికి ఒక అమెరికన్ జంట వచ్చి మా పక్క టేబుల్ దగ్గర కూర్చున్నారు.ఇద్దరూ బాగా పెద్దవారు.బహుశా 90కి దగ్గరగా ఉన్నారని అనిపించింది. వాళ్ళిద్దరే వచ్చారు.ఆసక్తిగా అనిపించడంతో వారినే గమనిస్తున్నాను.ఒక దోసె,వడ తెప్పించుకున్నారు.వాటితో పాటు చట్నీ,సాంబారు ఇచ్చారు.వెయిటర్ మాటిమాటికి వారి దగ్గరికి వెళ్ళి సూచనలు ఇస్తున్నాడు చక్కగా కబుర్లు చెప్పుకుంటూ తింటున్నారు ఆయనే ఎక్కువ మాట్లాడుతున్నారు.ఆమె చిరునవ్వుతో వింటోంది.ఇద్దరూ ఎంత ప్రేమగా ఉన్నారు.బహుశ చట్నీ,సాంబారు తో తినాలని చెబుతున్నాడేమో!నిదానంగా మాట్లాడటం వలన తెలియలేదు.టిఫ్ఫిన్ ముగించి వెళ్ళడానికి సిధమయ్యారు.ఆయన గబగబా వాకర్ తీసుకువచ్చి చెయ్యి ఇచ్చి ఆమెను లేపి సపోర్టుగా నిలబడి వెయిటర్ సహాయం తో కారెక్కించాడు.

మా కుతూహలాన్ని గమనించి వెయిటర్ దగ్గరకు వచ్చి వాళ్ళు 6,7 సంవత్సరాల నుంచి ఇక్కడకు వస్తున్నారు.నేను మూడు యేళ్ళ నుంచి పనిచేస్తున్నాను.అంతకుముందు చేసినతను 3,4 యేళ్ళ నుంచి వస్తున్నారని చెప్పాడు.వారం లో ఒక రోజు

తప్పనిసరిగా వస్తారు.వచ్చినప్పుడు మరుసటి వారం ఏరోజు వచ్చేది చెప్పి టేబుల్ రిజర్వ్ చేసుకుంటారు.ఆమె బాగా నడ్డవలేదు ఆయిన జాగ్రత్తగా నడిపించితిసుకువస్తారు. ఇన్ని సంవత్సరాలలో ఒక్కసారి కూడ మాన లేదు."అని చెప్పాడు

నాకు చాలా ఆశ్చర్యం ,సంతోషం కలిగాయి.అంత పెద్ద వయసులో భార్య రాలేదని తెలిసినా ఒక రోజైనా బయటకు తీసుకురావాలనే ఉద్దేశYఅం తో ఒపిగ్గా,స్రద్ధగా తీసుకువస్తున్న ఆయన్ని చూసి సంతోషం కలిగింది.మన దగ్గర భార్యను అంత ఓపిగ్గా తీసుకు వెళ్ళే భర్తలు ఎంత మంది ఉంటారు.వివాహ బంధానికి కట్టుబడటం అనేది మనుషుల్ని బట్టి ఉంటుంది కాని దేశాన్ని బట్టి ఉండదు.ఇప్పుడు మన దగ్గర కూడా సర్దుకుపోవడం తగ్గి ప్రతిచిన్న కారణానికి విడాకుల దిశగా ప్రయాణిస్తున్నారు.అమెరికన్లేమో భారతీయ వివాహ వ్యవస్థ పట్ల ఆకర్షులు అవుతున్నారు.నిరుంగా గొప్ప కదా!




రామాపురం నుండి రంగాపురం వెళ్లడానికి గాను, పెద్ద జట్కాబండి ఎక్కింది రమణి.ఎప్పుడూ పక్కఊరు దాకా పోవడానికి గాను జట్కాబండి ఎక్కుతుందామె .ఆ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ,చుట్టుపక్కల ఊళ్ళకి వెళ్లాలన్నా ,రావాలన్నా ,ఇలా గుర్రపు జట్కాలూ ,తోపుడు రిక్షాల పైనే ఆధారపడాలి ఆ ఊళ్ళ జనం.అలాగని ఒక్కరే జట్కా మాట్లాడుకుని పొరుగూరు పోవాలంటే చాలా ఎక్కువ ఖర్చు అవుతుంది .కనుక ఇలా అందరినీ చేరవేసే జట్కాలనే నమ్ముకుంటారు.ఈ రోజు కూడా అలాగే,తన పని ముగించుకుని,ఇంటికి వెళ్లడానికి గాను జట్కాబండి ఎక్కిందామే.అందులో ఓ నలుగురు వరుకు కూర్చుని ఉన్నారు .అయితే వారిలో కనబడ్డ ఓ అమ్మాయిని కాస్త పరిశీలనగా చూసిన రమణి ,కాస్త గుర్తుచేసుకుంటున్నట్టు ఓ

క్షణం ఆలచనలో పడి ,తర్వాత గుర్తుకు వచ్చినట్టు మరుక్షణం తేరుకుని, నువ్వు సిలకమ్మ కదూ! అడిగిందామే కాస్త సందేహిస్తూనే .

అవును .నేనే . గబుక్కున గుర్తుపట్టలేకపోయాను.నువ్వు రమణి కదూ .ఎలగున్నావ్.ఇంతకీ ఎక్కడిదాకా ఎల్తన్నావ్ .అడిగిందామే చిన్న చిరునావ్వుతో .

నేను బానే ఉన్నాను.రంగాపురం దాకా వెళ్తున్నాను.పని ముగించుకుని.మరి నువ్వు?

నేను రాజపాలెం దాకా ఎల్తన్నా .చెప్పింది సిలకమ్మ .

మంచిది.ఏది ఏమైనా నిన్నూ, నీ నిజాయితీని మాత్రం తప్పక మెచ్చుకోవాలి సిలకమ్మా. అయినా ఈ రోజుల్లో కూడా నీ అంత నిజాయితీగా ఎవరుంటారూ! చెప్పింది రమణి ,ఆమె వంక మెచ్చుకోలుగా చూస్తూ.

అది సరే కానీ ,నా నిజాయితీ గురించి నీకేట్టా తెలిసింది?.అడిగింది చిలకమ్మ చిన్న నవ్వుతో కాస్త ఆశ్చర్యంగా.

ఆదా !నేను మొన్నటిదాకా పనిమనిషిగా పని సేసిన శ్రీపురం బంగ్లా యజమానురాలుగారు సెప్పగా ఇన్నాన్లే. నువ్వు చాలా నమ్మకంగా పని సేసేదానివనీ ,ఆవిడ పిల్లల ఆలనా,పాలనా చక్కగా సూసేదానివనీ ,ముఖ్యంగా, ఓ సారి ఆవిడ పరాగ్గా పది తులాల బంగారు హారాన్ని ఆ బంగ్లాలో ఎక్కడో పారేసుకుంటే ,మరుసటి రోజు నువ్వు ఇల్లు తడిగుడ్డ పెట్టేప్పుడు ,దొరికిందని తిరిగి ఇచ్చేశావట కదా .నువ్వు సేలా గొప్ప మనిషివి ,అదీ,ఇదీ అని నీ గురించి తెగ సెప్పింది .హూ ...అని ఓ నిట్టూర్పు విడిచి, నీకున్న అలాంటి నిజాయితీ నాకు లేకనే ,ఓ పెద్ద బంగారు గొలుసు తీసేసి, చాలా తిట్లూ ,పోలీసులతో దెబ్బలూ తిన్నాను.కానీ మా యజమానురాలు దేవత .ఆ బంగారు నగ దొరికిందని అబద్ధం సెప్పి ,వాళ్ళ పెనివిటి ఇచ్చిన ఫిర్యాదుని వాపసు తీసుకుంది.అప్పుడే నీ గురించి నా దగ్గర ఉదహరించింది.అందుకే సెప్పాను నువ్వు గొప్ప మనిషి అనీ .చెప్పింది రమణి ఆమె వంక మెచ్చుకోలుగా చూస్తూ.

నీ చాదస్తం కాపోతే నే గొప్ప మనిషినేంటి ?అసలు నాకు దొరికిన ఆ హారం ,మొదటి రోజే దొరికింది .కాపోతే మా ఆయన బంగారు నగలు తయారు చేసేవాడు కదా ,అందుకే ఆ దొరికిన హారం లాంటిది మరోటి చేసి ఇవ్వడానికి గాను ఒక రోజు సమయం పట్టింది .అది మాత్రమే కాదు .నేను పని చేసిన ఇళ్ళలో వారి పిల్లల్ని బాగా మచ్చిక చేసుకుని వారి బంగారు గొలుసులూ,దిద్దులూ

,వారి ఉంగరాలూ ,ఇలా ఏదైనా బంగారం కాజేసి ,మరుసటిరోజు ఇల్లు చిమ్మేటప్పుడో ,తడి గుడ్డ పెట్టేప్పుడో ,ఇల్లు సర్దేప్పుడో దొరికిందని

మరుసటి రోజుకల్లా బంగారం పూతగల అచ్చం అలాంటి గిల్టు నగే మా ఆయనతో మరోటి తయారు చేయించి తెచ్చి వారి చేతుల్లో పెట్టేసేదాన్ని, దాంతో వారి మెప్పుతో పాటు అదనంగా మరో మాంచి బహుమతో ,మరికొంత దబ్బో చేజిక్కించుకునేదాన్ని .అలాగే ఎవరికీ అనుమానం రాకముందే ,కొద్ది రోజుల్లోనే అక్కడ పని మానేసి , నా పేరు మార్చుకుని వేరే ఊరు వెళ్లిపోయేదాన్ని.అదీ నా అసలు,సిసలు నిజాయితీ అని కాస్త చిన్న స్వరంతో చెప్పి, కానీ ఏం లాభం ,దొంగ సొమ్ము దొంగ సోమ్మే .ఆ సొమ్ముతో పాటు మా సొమ్ము కూడా మా ఇంట్లో దొంగలు పడి దోచుకు పోయారు మరి.అందుకే ఇప్పుడు సిసలు నిజాయితీనే నమ్మి బతుకుతున్నాను రమణీ.చెప్పిందామే.కాస్త బరువుగా.

అవునా? ఆ శ్రీపురం బంగ్లాలో కాజేసి మళ్ళీ నకిలీ చేయించి ఇచ్చిన నగల్లో ఈ హారం కూడా ఉందేమో కాస్త సూడు.అడిగింది రమణి,చిలకమ్మకి ఓ పెద్ద హారాన్ని తన చిక్కం లోంచి తీసి ఆతృతగా చూపిస్తూ.

దాని వంక ఓ క్షణం తీక్షనంగా చూసిన చిలకమ్మ ,అవును ఇదే శ్రీపురం బంగ్లాలో నే కాజేసిన వాటిలో పెద్ద నగ .నాకు బాగా గుర్తు అని ఆమె చెప్పడంతో , రమణి కూడా ఓ క్షణం ఆ హారం వంక అలానే కొయ్యాలా చూస్తూ ,అంటే ఓ గిల్టు నగ కోసం ,బంగ్లాలో మంచి జీతం ,తిండీ పెట్టే పని పోగొట్టుకుని, పోలీసులతో తన్నులు ,తిట్లూ తిన్నాక, ఆఖరికి అన్నీ భరించాక ,పోనీలే కనీసం ఈ బంగారు నగ అయినా మిగిలిందీ ,అమ్ముకుంటే జీవితంలో గొప్పగా బతకొచ్చు అనుకుంటే ,అదీ గిల్టు నగా. నా దురాశకి తగిన శాస్తే జరిగింది.సిలకమ్మ సెప్పిందే నిజం.దొంగ సొమ్ము దొంగ సోమ్మే.నిలవదు.సిసలు నిజాయితీనే మనకి శ్రీరామ రక్ష కాబోలు, ఆలోచిస్తూ వెనగ్గా వాలిపోయింది .గుర్రం సకిలించింది , సత్యం అనుకుంది.మనసు తేలిక పడింది.




రామాచారి గారు ఆయన భార్య అనసూయమ్మ గార్లది చాలా అన్యోన్య మయిన దాంపత్యం. వారి అన్యోన్యత చాల పరీక్షలకి నిలిచింది. అందులో ముఖ్య మయినది రామాచారి గారు రిటైర్ అయిన వెంతనే జరిగింది.

రిటైర్మెంట్ కి ముందు, పెరిగి పోయిన సెలవుని వాడుకునే నిమిత్తం వాళ్లిద్దరూ చాలా పుణ్య క్షేత్రాలు తిరిగి రావడానికి నిర్ణయించుకు న్నారు. వాళ్ళ ఒక్కగా నొక్క కూతురు పెళ్లయి భర్త తో సింగపూర్ లో ఉంటోంది. ఆయనకి వేరే బాధ్యతలు ఏమీ లేవు. ఆయన ఉద్యోగ రీత్యా మూడు సంవత్సరాల కోసారి బదిలీలతో ఎక్కడా స్థిరనివాసం ఏర్పడక ఒక ఇల్లు కాని, అపార్ట్మెంట్ కాని ఇంకా ఏర్పరచు కోలేదు. ఇప్పుడు రిటైర్ అయింతరువాత దాని గురించి ఆలోచించాలి. యాత్రలు ముగించి వచ్చిన తరువాత దానిగురించి ఆలోచిద్దామనుకున్నారు.

ఆయన చిన్నప్పటినుంచీ, తాత తండ్రుల నుంచి వస్తున్న వైష్ణవ సంప్రదాయ ఆరాధనని క్రమం తప్పకుండా చేస్తున్నా, రిటైర్మెంటు కి ముందు కొన్ని సంవత్సరాల నుంచీ రామకృష్ణ పరమ హంస, వివేకానందులని చదివిన తరువాత ఆయనలో కొన్ని ప్రశ్నలు ఉదయించి వాటికి జవాబుకోసం ఆద్యాత్మికం గా వెతుకుతున్నారు.

యాత్రల లో భాగంగా తిరుపతి, మిగతా దక్షిణాది వైష్ణవ క్షేత్రాలు ముగించుకుని వాళ్లిద్దరూ అరుణాచలం చేరుకున్నారు. తెలుగు

వాళ్లంతా తిరువణ్ణామలై పట్టణాన్ని అక్కడవున్న అరుణాచలం కొండ ఆధారంగా అరుణాచలమని పిలుస్తారు. అక్కడ ముఖ్యమైనవి మూడే. అరుణాచలేశ్వరుని ఆలయం, రమణమహర్షి ఆశ్రమం, అరుణాచలం కొండ. అక్కడ ఎవరూ అరుణాచలాన్ని కొండా గా భావించరు. శివుడే ఆ రూపంలో ఉన్నాడని నమ్మకం. ఇరవయి నాలుగు ఎకరాలలో ఉన్న ఆలయాన్నీ, పధ్నాలుగు కిలోమీటర్లు ఆవరించిన అరుణాచలాన్ని చూసుకుని వాళ్లిద్దరూ రమణాశ్రమం లో నాలుగు రోజులు గడపడానికి అనుమతి పొందారు

భార్యా భర్తలిఇద్దరికీ ఆశ్రమ ప్రశాంత వాతావరణం చాలా బాగా నచ్చింది అప్పటి వరకూ రామాచారి గారికి రమణ మహర్షి పేరు ఆధ్యాత్మిక ప్రపంచం లో ఎందుకు అంత ప్రాచుర్యం పొందిందో తెలియదు.

పరమహంస రచనల పరిచయంతో సుద్ద వైష్ణవం కొంత సడలినా అద్వయితం మీద ఆయనకీ పెద్దగా అవగాహన కలగ లేదు. ఆశ్రమం లో పూజలూ వగయిరాలు అనసూయమ్మ గారికి బాగా నచ్చినా, రామాచారి గారు మహర్షి రచనల తో పరిచయం చేసుకున్నారు. కొద్దీ పాటి అవగాహన తో మహర్షి చూపిన మార్గం ఆయనని చాలా ఆశ్చర్య పరిచింది.

మిగతా సిద్ధాంతాలు 'నమ్మకం' మీద ఆధారపడితే, అద్వయితంలో ఎవరూ ఎవరినీ గుడ్డిగా మూఢంగా నమ్మకుండా ఎవరికీ వారే పరమాత్మ తత్వాన్ని అనుభవంలోకి తెచ్చుకోవడం జరుగుతుంది . ఆది శంకరాచార్య ఎప్పుడో పన్నెండు వందల సంవత్సరాల క్రితం, ఉపనిషత్తుల్లో ని క్షిప్తమయిన అద్వైత సిదాంతాన్ని పైకెత్తి, అప్పటికి బహుళ ప్రాచుర్యంలో ఉన్న బౌద్ధం తో సహా అనేక అవైదిక సిద్ధాన్తాలని, కర్మ కాండ ఆధారంగా ఉన్నకొన్ని వైదిక సిద్ధాన్తాలని వాదించి ఓడించి విజయ ఢంకా మోగించారు. ఆ యన బోధించిన వేదాంత సారం అంతా ఒక్క ముక్క లో చెప్పాలంటే " బ్రహ్మ సత్యం జగత్ మిధ్య, జీవుడే పరమాత్మ" అని. కానీ ఆ తరువాత ఆ యన స్థాపించిన పీఠాలు ఈ అద్వయిత సిద్ధాంతాన్ని సామాన్యుడి కి చేరువ చేయ లేక పోయాయి. ఇన్ని వందల సంవత్సరాల తరువాత ఆ తత్వ సారాన్ని సామాన్యులు అవగాహన చేసుకునే లాగ రమణ మహర్షి స్వానుభవ పూర్వకం గా సామాన్యులకి అందించారు.

రామాచారి గారికి అర్ధం అయ్యింది ఏమిటంటే ఈ కనిపించే చరాచర ప్రపంచం పరబ్రహ్మ స్వరూపంగా సత్యం జగత్తు గా మిధ్య అని. వ్యవహారం లో ఎలా ప్రవర్తించినా చుట్టూ ఉన్న మనుషులనే కాదు, వృక్ష ,జంతు జలాన్ని కూడా పరమాత్మ గా భావించాలి. ప్రతి వ్యక్తీ తన స్వస్వరూపాన్ని తెలుసు కోవడం ద్వారా ప్రపంచాన్ని పరమాత్మగా భావించే జ్ఞానం ఎలా సాధించాలో చెప్పిన మహర్షి మార్గం ఆయనకీ బాగా నచ్చింది. అరుణాచలం చుట్టూ ఉన్న ప్రశాంత వాతావరణం ఆయనకి నచ్చి, ఆయన రిటైర్మెంట్ తరువాత ఎక్కడ ఉండాలి అన్న సమస్యకి జవాబు దొరికేలా చేసింది.

మహర్షి బోధనల లో గొప్పదనాన్ని రామాచారిగారు అనసూయమ్మ గారికి చెప్పినా, ఆవిడ తాను ఆరాధించే అమ్మవారిని

వదలి ఇంకో మార్గం లోకి వెళ్ళదానికి సుముఖుత చూపలేదు. అద్వయితం ఆమెని ఆకర్షించక పోయినా, తన అమ్మవారి ఆరాధన, పూజలు ఎక్కడయినా చేసుకోవచ్చు కాబట్టి అరుణాచల నివాసానికి అయిష్టం గా నయినా ఒప్పుకుంది. రామాచారిగారు కూడా ఆవిడకి చెప్పినదేమిటంటే మహర్షి విగ్రహ పూజకి వ్యతిరేకి కాదని, అది కూడా కొంతకాలానికి జ్ఞాన మార్గానికి అర్హతనిస్తుందని, ఎవరికి ఏది ఇష్ట మయితే అదే కొనసాగించమని చెప్పేవారన్నారు.

రామాచారిగారు అనుకున్నట్టుగానే రిటైర్ అవగానే అరుణాచలం లో నివాసమేర్పాటు చేసుకోవడం జరిగిపోయింది. కూతురు వనజ కూడా ఎలాగు ఇండియా లో లేదు కాబట్టి అంతగా అభ్యన్తరం చెప్పలేదు. ఇండియాకి వస్తే అరుణాచలమే వచ్చి పోతానంది

రమణాశ్రమానికి దగ్గరలో ఒక స్థలం కొనుక్కుని ఒక చిన్న ఇల్లు కట్టుకున్నారు రామాచారిగారు. బాదంచెట్లూ, మామిడి, పనస మొక్కలూ పూలమొక్కలూ పెంచి ఆహ్లాదకరమయిన వాతావరణం ఏర్పరచుకున్నారు.

పూజగదిలో అమ్మవారి విగ్రహం ఏర్పరచుకుని, అనసూయమ్మగారు తన అమ్మవారి ఆరాధన నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. ఆవిడ ఎక్కడ ఉన్నా పూలు సేకరించి అమ్మవారికి పూజించి, తరువాత అలంకరణ కూడా చేయడం అలవాటు. గతంలో దీనికి అవాంతరం కలగ లేదు కానీ అరుణాఅచలం వచ్చిన తరువాత, పూలు చెట్లనుంచి కోయడం, పూజకి వాడడం మొదలయినవి రామాచారి గారికి ఇష్టంలేదని ఆవిడ గ్రహించింది. పూలు మనుషుల అలంకరణ కి కాక పోయినా, అమ్మవారి అలంకరణకు అభ్యన్తరం ఏమిటని ఆమె అభిప్రాయం. ఆమెని నిషేధించక పోయినా, రామాచారిగారు, మహర్షి అభిప్రాయం నర్మ గర్భంగా చెప్పడంతో ఆమె కూడా అయిష్టంగానే అనుసరించేది. ఒకమాటు రామాచారిగారు పాపయ్య శాస్త్రి గారి పుష్ప విలాపం కూడా చదివి వినిపించారు ఆవిడకి పూలను కోయడమే కాదు, చెట్ల ఆకులను కూడా అనవసరంగా తెంచడం మహర్షి ఇష్టపడేవారు కాదు. అవి ఉన్నచోటే పరమాత్మకు అలంకరణ అయి ఉన్నాయి అని బావించడం ఉత్తమమ యిన పూజ అని చెప్పేవారు . చెట్ల ఆకులు తెంచడం ఎంత తీవ్రంగా మహర్షి పరిగణించేవారో గతం లో జరిగిన ఒక చిన్న సంఘటన అనసూయమ్మ గారికి చెప్పారాయన. మహర్షి ఉండగా, ఆయన కూర్చునే హాలు లోకి వచ్చి ఒకామె, అంతక్రితం రోజే తాను లక్ష పత్రి పూజ పూర్తి చేశానని కొంచెం గర్వం గా ప్రకటించింది. మహర్షి ఒక్క క్షణం ఊరుకుని, "అంతకన్నా ఒక లక్షమాట్లు నిన్ను నువ్వు గిల్లుకుంటే బాగుండేదేమో" అని నిష్టూరంగా అన్నారట ఆ పత్రి కోసేటప్పుడు ఆ చెట్లకు కలిగిన అసౌకర్యాన్ని సూచిస్తూ.

ఇద్దరూ రోజా గిరిప్రదక్షిణ రోడ్డు లో వాకింగ్ కి వెళ్లేవారు నేర అన్నామలై అనే చోటు దాక వెళ్లి తిరిగి వచ్చేవారు. "నేర" అంటే నేరుగా అని తెలుగు లో అర్ధం. తమిళ ఉగాది నాడు సూర్యకిరణాలు నేరుగా అక్కడ శివలింగం మీద పడతాయని ఆ స్థలాన్ని నేర అన్నామలై అంటారు. అక్కడ పక్క పక్కాగా శివుడి ది , అమ్మవారిదీ గుడులు ఉన్నాయి. అక్కడ అమ్మవారి విగ్రహం చాలా అందంగా ఉంటుంది. రోజూ నగలతో చాలా శ్రద్ధగా అలంకరిస్తారు. అక్కడి దాకా నడిచి వెళ్లి రోజూ అక్కడ కాసేపు గడిపి రావడం వాళ్ళ దిన చర్య అయిపోయింది. అక్కడికి వచ్చినవారు చాలా మంది బయట మల్లెపూలు కొని అమ్మవారికి సమర్పించడం అనసూయమ్మగారు చూశారు. ఆవిడతో పాటు ఆలయంలోకి వచ్చి అమ్మవారి అలంకరణ ని

చూసి రామాచారిగారు కూడా ఆనందించినా అలా పూలు అమ్మవారికి సమర్పించడానికి ఆయన ఇనిషియేటివ్ ఎప్పుడూ తీసుకోక పోవడంతో ఆవిడ ఊరుకునేవారు. అమ్మవారిని విగ్రహంలో చూసి ఆనందించడం మంచిదే కానీ, అమ్మవారు విగ్రహంలో మాత్రమే ఉందనుకోవడం మంచిది కాదు అంటూ ఉండేవారు రామాచారి గారు ఆమెతో. వాళ్ళు రోజూ అమ్మవారి గుడి దగ్గరకు రాగానే ఒక పదేళ్ల చిన్న పిల్ల పూవులు కొనమని బ్రతిమాలుతూ ఉండేది. రామాచారిగారు పూలు కొన డా నికి ఆసక్తి చూపేవారు కాదు. డబ్బు ఆదా విషయం కాదు కానీ, ఇహంలోనూ, పరం లోనూ ఆయన కోరుకునేది ఏమీ లేక ఆయన అమ్మ వారికి పూలు సమర్పించే విషయం లో నిర్లిప్తంగా ఉండి పోయేవారు.

ఎప్పటిలాగే ఆ రోజు వాకింగ్ చేసుకుంటూ . నేర అన్నా మలై గుడులు రాగానే అమ్మవారి గుడిదగ్గర ఇద్దరూ ఆగారు.

ఆశ్చర్యం లో కెల్లా ఆశ్చర్యం రామాచారి గారు ఒక యాభై రూపాయలకి మల్లెపూల దండ కొని అనసూయమ్మగారికి ఇచ్చి అమ్మవారి అలంకరణకు ఇవ్వమని ఇచ్చి ఆవిణ్ణి లోపలికి అనుసరించారు. ఎప్పటిలాగే అమ్మవారు అలంకరణతో వెలిగిపోతోంది. అనసూయమ్మగారు ఆనందంగా పురోహితుడికిచ్చి ఆయన అలంకరిస్తే చూసింది. బయటికి వస్తూ అన్నారు రామాచారిగారు" అమ్మవారి ముఖం లో ఇవాళ ప్రత్యేకమయిన వెలుగు చూశావా ? అన్నారు నవ్వుతూ " అవునండీ ఇవాళ ఎందుకో ఒక ప్రత్యేకమయిన కళ చూశాను అమ్మవారిలో" అంది చాలా ఆనందంగా

తాను అన్న" అమ్మవారి ముఖంలో వెలుగు" అన్నది ఎప్పుడూ కొనకుండా వెళ్ళిపోతూ ఇవాళ యాభై రూపాయల దండ కొన్నప్పుడు పూలు అమ్మే చిన్న అమ్మాయి ముఖంలో చూసినదని ఆయన వివరించ లేదు



“ఏరా ఈరోజు ఏకాదశి కదా అలా గుడి వైపు వెళదాం వస్తావా ?” అని అడిగాడు రాఘువ ఉదయాన్నే ఫోన్ చేసి.

“అలాగేరా. ఏ మధ్య రిటైర్ అయ్యాక ఏమీ తోచడం లేదు.కాస్త కాలక్షేపంగానన్నా ఉంటుంది” అన్నాను నేను.

నాకు దేవుడు,దెయ్యం అంటే పెద్దగా నమ్మకం లేదు.అయినా రాఘువ కోసం గుళ్ళు, గోపురాలు తిరగడం అలవాటు చేసుకున్నాను.

నేను పది నిమషాలలో రాఘువ ఇంటి ముందు ఉన్నాను.అక్కడనుంచి బయలుదేరిన మేము పిచ్చాపాటి

మాట్లాడుకుంటూ , నడుచుకుంటూ గుడిని చేరుకున్నాం.

గుడి దగ్గర ఇసుక వేస్తే రాలకుండా జనం ఉన్నారు.

“బాగా రష్ గా ఉన్నట్టుంది మరలా వద్దామా!?” నేను అడిగేను నేను రాఘువని.

“మరలా ,మరలా రావడానికి ఇది ఏమైనా సినిమా అనుకుంటున్నావా !?...గుడి . ఉదయాన్నే

భగవంతుని దర్శనం చేసుకోవాలి.అంతేకాని పీకల దాక మెక్కి రోజులో ఎప్పుడో ఒకప్పుడు వెళ్ళకూడదు దేవుణ్ణి దర్శించుకోడానికి “ అన్నాడు రాఘువ కోపంగా .

“జీవుణ్ణి హింస పెట్టి నన్ను పూజించవద్దు అని మీ దేవుడే ఎక్కడో చెప్పినట్టున్నాడు!!??” నా సందేహం వెలిబుచ్చాను.

“నోరు ముయ్యి. మెట్ట వేదాంతం నువ్వూను “కసురుకున్నాడు రాఘువ.

“అయినా మనసులో ఉండాలిగానీ……” అంటూ ఇంకా ఎదో అనబోయాను.

నా మాటలను మధ్యలోనే త్రుంచేసాడు రాఘవ.

“కాటికి కాళ్ళు చాపుకు కూచున్నావు. ఇప్పుడన్నా మారరా బాబూ .కాస్త పూజ పునస్కారాల వైపు మనసును మరల్చుకో.ఇహం, పరం ఉంటాయి.” రాఘవ మాటలలో కోపం తగ్గ లేదు.

నేను నవ్వుతూ”సరే సరే “ అన్నాను.

మేము మెల్లిగా ఆలయ శిఖరం దగ్గరకు చేరుకున్నాం.

లోపలకు నడవబోతుంటే ఎదో కలకలం వినిపించింది.

‘ఏమిటా!!??’ అని తల ఎత్తి చూసాం.

అక్కడ కనిపించిన దృశ్యం చూసి నివ్వెరబోయాం!!??

దేవాలయ గోపురం మొదటి అంతస్తులో దాదాపు ఇరువది సంవత్సరాల వయసు కల యువతి పూర్తిగా నగ్నంగా నిలుచుని ఉంది. గుడికి వచ్చిన జనం అంతా వింతగా అటు చూస్తూ నుంచున్నారు.

“ఛీ!!?” అన్నారు ఎవరో బిగ్గరగా.

క్రమేపీ అప్రదేశమంతా జనం తో నిండి పోయింది.

కొందరు విస్మయంగా చుస్తూ ఉంటే, కొంత మంది కోరికగా, ఆబగా చూస్తున్నారు.

అంతలో “సిగ్గు లేని దానా నువ్వు మనిషివా!!?? పశువ్వా !!??.ఇంత మంది ముందు అలా బరితెగించి నిలబడడానికి నీ మనసు ఎలా ఒప్పింది!!?? ఇది గుడి అనుకుంటున్నావా !? లేకపోతే మీరు తిరిగే పబ్ అనుకుంటున్నావా !!??” కోపంగా అరిచాడు ఒక ముసలాయన.

దానికి సమాధానంగా ఆ యువతి పకా పకా నవ్వసాగింది.

‘ఏమిటి ఈ అమ్మాయి కి మతి స్తిమితం లేదా !!??’ అని అనుమానం వచ్చింది నాకు. రాఘవతో ఆ మాటే అన్నాను.

రాఘవ భుజాలు ఎగురవేసి మూతి బిగించాడు.

మరు క్షణం నా అనుమానం పటా పంచలు చేస్తూ ఆ అమ్మాయి గంభీరంగా మాట్లాడ సాగింది.

“ఏమిటి మీరంతా అలా వింతగా చూస్తున్నారు!? అసలు మీరు వచ్చిన పని ఏమిటి!? చేస్తున్న పని ఏమిటి!?” అని ఇందాక మాట్లాడిన ముసలి అతని వైపు తిరిగి “నన్ను మనిషివా అని అడిగావు.ఏమయ్యా పెద్ద మనిషి నువ్వు అసలు ఏ జాతికి చెందుతావు!!?? నీ మనుమరాలు వయస్సు ఉన్న నన్ను కళ్ళు అప్పగించి చూస్తున్నావు.తల దించుకుని నీ దారిన నువ్వు పోవచ్చుగా!?” అంటూ తన కళ్ళల్లో నిప్పులు కురుపించింది.

అంతలో మిగతా జనం వైపు తిరిగింది..

“ఆయనంటే మూర్ఖుడు అనుకుందాం.మీకు ఎవ్వరికి జ్ఞానం లేదా!!??పేద్ద భక్తులం అంటూ గుడి కి వచ్చారు.కానీ మీ దృష్టి కించిత్ గూడా భగవంతుడి మీద ఉన్నట్టు లేదు.ఉంటే మీ దారిన మీరు దర్శనం చేసుకు పోయే వారు. ఒక స్త్రీ అది నిండు యవ్వనంలో ఉన్న స్త్రీ దిగంబరంగా నిలుచుంటే అలా నిర్లజ్జగా చూస్తూ నిలుచుంటారా!!?? మీరు ఎంత భక్తులో తెలయచేప్పాలనే ఈ పని చేసేను. మీరు భక్తులు కాదు. మనుసులు అంత కన్నా కాదు.కామ పిశాచాలు.ఛీఛీ!!??” అంటూ మా మీద ఖాండ్రించి ఉమ్మేసింది. అప్రయత్నంగా నేను ముఖం తుడుచుకున్నాను.

ఆశ్చర్యం గా ఆ యువతి క్షణం లో కను మరుగు అయిపోయింది. నిండు వస్త్ర ధారణతో ఇంకొక అమ్మాయి నడుచుకుంటూ వచ్చింది.

ఆ అమ్మాయి మాకందరికీ ఒక షాక్ ఇచ్చింది. అంత వరుకు జరిగింది కంప్యూటర్, లేసర్, మరి కొన్ని పరికరాల సాయంతో ఒక యువతి రూపాన్ని సృష్టించి,మమ్మల్ని అది నిజమే అనేలా భ్రమింపచేసారుట. అయితే ఎదో లోకంలో ఉన్న మాకు ఎవ్వరికి అది గ్రహించే శక్తి గాని, ఆసక్తిగాని లేవని తెలిసిందట.

మాలోని లేకి తనాన్ని బయట పరచడం వాళ్ళ ఉద్దేశ్యంట.

ఏ వయసు వారన్నా, ఏ పని మీద ఉన్నా , మగవారి బుద్ధి ఇలాగే ఉంటుందని ఋజువు చేస్తానని ఆమె తన స్నేహితులతో పందెం కాసిందట.

“నేనే గెలిచాను “ అని దరహాసంతో విజయ సంకేతం చూపిస్తూ కనుమరుగు అయిపోయింది ఆమె. ఆ క్షణంలో నా శరీరం భూమి మీద ఉన్నా మనస్సు ఊహించని లోతులకు క్రుంగి పోయింది. నా వేపు చూసిన రాఘువ పరిస్థితి భిన్నంగా ఉందని నేను అనుకోను#




అలిగిన ప్రకృతి కన్య ధరించిన నల్లని వస్త్రంలా వ్యాపించి వుంది చీకటి..

ముసురుతున్న జ్ఞాపకాల అలల్ని..

“ఓగిరాల .. ఓగిరాల”

హైదరాబాద్ నుండి మచిలీ పట్నం వెళుతున్నవోల్వో “బస్సు కండక్టర్ “ కేకలు చెల్లాచెదురు చేసేసాయి . వుయ్యూరులో దిగాలనుకున్న నేను అప్రయత్నంగా బస్సు దిగేసాను. చుట్టూ చూసాను. నా మనసును ఆవరించుకున్నట్లే.. చుట్టూ చీకటి.

మసక వెలుతురులో రోడ్ ప్రక్కనున్న వృక్షాలు జడలు విరబోసుకున్న దెయ్యాల్లా వికృతంగా..కనిపించాయి.. ఓ చెట్టు మొదట్లోనిద్రపోతున్న కుక్క లేచి మొరగాలనుకుని మనసు మార్చుకున్నట్లు..బద్ధకంగా ముడుచుకొని నిద్రకు ఉపక్రమించింది.

ఏం చేయాలో యెక్కడికి వెళ్ళాలో అర్ధం కాని..పరిస్థితి. దూరంగా ..ఎవరో వేసుకుంటున్న చలిమంట తాలుకు యెర్రని మంటలాగే వుంది నా మనసు. వుయ్యూరు లో   దిగాలనుకున్న నేను అక్కడ ఎందుకు దిగానో ?

అర్ధం కాలేదు. అదీ ఓ క్షణమే ..

అయినా..యిప్పుడు చేయ గలిగింది..ఏమీ లేదు.

పాలెం వెళ్ళాల్సిందే.

నా   కలల శిధిల సమాధిని ఒక సారి దర్శించాలిసిందే..

దిగజారి పోయిన నా వ్యక్తిత్వం నాకే వింతగా వుంది.

జన్మలో" తన" ముఖం చూడగూడదనుకున్నాను .

ఆమె జ్ఞాపకాల శకలాలను సంపూర్ణంగా..సమాధి చెసేసానను కున్నాను.

అంటే.. ఆమె   మీద ప్రేమ నాలో యింకా సజీవంగా వున్నట్లా?

"ఆమె".. ప్రేమాజీ ! అని నేను ముద్దుగా పిల్చుకున్న..అమ్మాజీ.

ఎన్ని ఆశల ..హర్మ్యాలు   కట్టించింది నాతో?

ఐదు సంవత్సరాల స్నేహ పర్వం పరిమళించి ప్రేమ పర్వంగా మారి నా జివితాన్నిలా కాటేస్తుందని..కలలో కూడా.. వూహించలేక పోయాను.

టెన్త్ క్లాస్ నుండి డిగ్రీ దాకా యెంత అందమైన రోజులు?

యెంత చిలిపిదనం..యెంత స్వచ్ఛత?

పాలేనికీ వల్లురుకీ మధ్య దూరం రెండు మైళ్ళు. తనకి సైకిల్ వుంది. నాకు సైకిల్ వున్నా నడకే ఇష్టంగా ఉండేది. పచ్చని పంట పొలాల మధ్య పరిచిన తివాసీలా ఉండేది దారి . అడుగు పెడితే యెంతో హాయిగా తరిగి పోయేది .

కాల గమనమే తెలిసేది కాదు. రెండు ఊర్ల మధ్యా..అమ్మగారి చెరువు..విరిసిన కలువ పూలతో కమనీయంగా వుండేది.

ఒకప్పుడు జటప్రోలు రాజా వారి..అంతపుర కాంతలూ జలకాలాడే వారట.

చెరువు మధ్య చెక్కు చెదరని శిలా మండపం.

తూర్పు దిక్కున అందంగాతీర్చిదిద్దిన పాలరాతి మెట్లు.

మరో ప్రక్క కళాత్మకంగా నిర్మించిన రాజ వంశియుల సమాధులు.

వాటిని కాపాడుతూ నిర్మించిన సుందరమైన మంటపాలు ..చారిత్రిక ఆధారలన్నట్లు ఠీవిగా దర్సనమిచ్చేవి. చెరువు కట్ట యెక్కగానే నిలువెత్తు కోట కనిపించేది.

కోట ప్రక్కనే మా కాలేజి భవనం.

బియే సెకండ్ ఇయర్లోనే..ఆమె నాటిందో ప్రేమాంకురాన్ని నా గుండెల్లో.

అప్పటి వరకు ఆటపాటలలతో అమాయకంగా పయనించిన మా స్నేహ నౌకకో గమ్యం .. తీరం కనిపించింది.

‘ఆ రోజు “

నడుచు కుంటూ వెళుతున్న నాకు వెనుక నుండి సైకిల్ బెల్ వినిపించింది.వెను తిరిగి చూసాను.

“అమ్మాజీ”

ఉదయాన్నే తలంటుకున్నట్లుంది.

పున్నమి చంద్రుని చుట్టూ కమ్ముకుంటున్న మేఘాల్లా ఆమె ముఖాన్ని కమ్మేస్తున్న కురులు..ఎర్ర రంగు బోర్డర్ వున్న చిలక పచ్చ పావడా.. తెల్లని పాల రంగు జాకెట్ మీద హంసలా ఎగురుతున్న తెల్లని ఓణి.. పొడవాటి రెండు జడలను అందంగా బంధించిన బ్లూ కలర్ బేండ్స్ ..ఆ రంగుల కలయిక చూస్తూనే

“అమ్మాజీ..భరత మాతాజీ !”

అనేశాను.

సైకిల్ దిగి

“అదేంటి రవి బాబూ!..అందమైన అమ్మాయిని.. అమాంతం మాతను చేసేశావ్..?”

నవ్వుతూ అన్నా..నన్నెక్కడ     అపార్థం చేసుకుందో నని..భయపడి పోయి..

“సారీ .. సారీ అమ్మాజీ!నీ డ్రెస్ చూసి..”

అపాలజీ చెప్తుంటే

“ఓ అదా? మార్నింగ్ అద్దంలో చూసుకున్నప్పుడు నాకూ అలానే అనిపించింది.ఇంకెప్పుడు ఈ కాంబినేషన్ ..”

“నో నో..ఈ డ్రెస్ లో పచ్చని పొలాల మధ్య రెపరెప లాడుతున్న..జాతీయ పతాకంలా ..భరతమాత లా వున్నావ్.”

“అంతేనా?”

అందంగా నవ్వేసింది.

“అది సరే గాని రవిబాబూ! నేను వెనుక కూర్చుంటాను..నువ్వు సైకిల్ సారధివైపోకూడదూ?”

“అమ్మో!”

సాయంత్రానికల్లా..ఈ విషయం మనూర్లో..షాట్ బైషాట్ టాంటాం అయిపోతుంది.. వద్దు.. అమ్మాజీ.”

నా గొంతు నాకే అదోలా అనిపించింది.

“భయమా?”

భయమని కాదు ..ప్లీజ్ నువ్వు వెళ్ళి పో.

అందమైన ఆడపిల్ల ఆఫర్ ఇస్తుంటే....

వద్దు వద్దు నువ్వు వెళ్ళిపో.

నాలో కంగారు మొదలైంది.

పదో తరగతి లో కుడా నీ సైకిల్ మీదే వచ్చే దాన్ని..మరి యింతలో?

అదా ? అప్పుడంటే ఈ అమ్మాయి కుమారి కాదు కదా?

“ఓహో..తమరు ఆ రూట్లో వచ్చారా..ఇవ్వాళ అదే ..చెప్పలేను కాని..పొత్తి కడుపులో నెప్పింకా తగ్గలేదు.అందులో యెదురు గాలి ..సైకిల్ తొక్కాలంటే ? అందుకే. “

“ఇవ్వాళ మనోళ్ళంతా కాలేజీ కి డుమ్మా.నా ఫ్రెండ్ నిర్మల కూడా..డుమ్మానే.యెవరూ చూడరులే..

ఇక తప్పదనే నిర్ణయానికి వచ్చేసాను. అంతలో తనే వచ్చి నా బుక్స్ తీసుకొని ..వెనుక క్యారేజీ మీద సెటిలై పోయింది.

“అమ్మాజి !బీ కేర్ ఫుల్..రోడ్ నిండా గుంతలే..”

నెమ్మదిగా కదిలింది సైకిల్..గుండె మాత్రం     వీర స్పీడ్ లో అదురుతున్న ఫీలింగ్. వెనుక ఏదో తాకీ తాకని నూతన స్పర్శ. గొంతు తడారి పోతుంటే..మనసుకు కళ్ళెం వేయ బోతుండగా..జరిగి పోయింది..

గోతిలో పడిన ముందు చక్రం అమాంతం గాల్లోకి లేచి పోయింది.ఫలితం యిద్దరం పంట కాలవలో..ఆమె క్రింద..     ఆమెపైన నేను.గుండె గోతుకలోకి వచ్చేసింది.ఆమె పూర్తిగా తడిసిపోయింది .చేయి అందించి నిలబెట్టాను.

వర్షం లో తడిసిన మూడు రంగుల జండాలా ..ముచ్చటగా వుంది.

ఏం చేయాలో అర్థం కాలేదు.గుండె నిండా గాభరా..భయంగా చూస్తుంటే..

“ఏయ్ రవి !కావాలనే పడేసావ్ కదూ?”

మాటల్లో తొంగి చూసిన ..సీరియస్ నెస్ కు అదిరిపోయాను.

“నీమీద ఒట్టు..ముందున్న గొయ్యి కనిపించ లేదు..”

“అందమైన అమ్మాయి వెనకుంటే..ముందున్న గొయ్యి కూడా కనిపించ దన్నమాట?”

“సారీ.. సారీ.. సో సారీ..ఇపుడేం చేద్దాం?”

“చేసిందంతా చేసి నన్ను అడుగుతావే? సారీ అంటే సరిపోతుందా?”

“పోనీ నేను మీ ఇంటి కెళ్ళిమీ మదర్ నడిగి..పొడి బట్టలు..”

“మా ఇంటికెళ్ళి ..మీ అమ్మాయి తడిసిన బట్టల్లో ఖజురహో శిల్పంలా వుంది..మీరు పొడి బట్టలిస్తే..అవి తీసేసి ఇవి కట్టి ..”

పెదాలు బిగించి నవ్వుతోంది.తడబడిపోయాను.

“ ఏంటి? బెల్లం కొట్టిన      రాయిలా? వెనుక ఏదో పాకుతోంది చూడు..జలగేమో ?”

వెనక్కి తిరిగి నిలబడింది..చూస్తే..జలగే..చెపితే భయపడుతుందని..

“జలగకాదులే ..చేపపిల్ల..”

అంటూ యెడం చేత్తోఆమె భుజం పట్టుకొని కుడిచేత్తో..ఆమె జాకెట్ కూ పావడాకు      మద్య నున్న ప్రాంతంలో గట్టిగా పట్టుకున్న జలగను లాగేయబోయాను. యెంత గట్టిగా పట్టేసిందో..ఒకపట్టాన వూడి రాలేదు. తడి చేతుల మూలంగా..జారిపోతోంది.నాకు కంగారెక్కువై పోయింది. ఆమె కుడి జడ ప్రక్క నా పెదాలు ఎప్పుడు చోటు చేసుకున్నాయో స్పృహే లేదు.

“రవిబాబూ!ఐ లవ్ యు..”          ఏదో తెలియని మైకం.. ఆరాటం . ఆమె నాకు అభిముఖంగా ఎప్పుడు తిరిగిందో..ఎప్పుడు నా పెదాలు ఆమె అధరాలనులను బంధించాయో?!

క్షణాలు.. నిమిషాలుగా..రూపుదిద్దుకున్నాయి.

సిగ్గుల మొగ్గలా తను..రగులుతున్న కొలిమిలా నేను .

“నా మాటలు వినిపించాయా..? ఐ లవ్ యూ రవిబాబూ?”

“ఐ.. టూ” అనబోయి ఆగిపోయాను ..గొంతులో ఏదో అడ్డు పడిన ఫీలింగ్ .చెల్లా చెదురైన పుస్తకాలను సర్దుకొని నెమ్మదిగా స్నానాల రేవు దగ్గరున్న మంటపం ప్రక్కకు చేరిపోయాం.

“రవీ! నేనంటే నీకు ఇష్టం లేదా?”

ఏం చేప్పాలో నాకు అర్థం కాలేదు.

ఇంత అందమైన అమ్మాయి కరుణతో వరాలిస్తానంటే కాలదన్నుకుంటానా..కానీ..

అప్పటి వరకు పట్టి పీడించిన సంకోచం పటా పంచలమై పోయింది . “ఐ లవ్ యు అమ్మాజీ..సారీ ప్రేమాజీ.!”

ఆ మాట వింటూనే నా పెదవుల మీద తన పెదవులతో తీయని ముద్ర వేసింది.

“ఎలాగైనా..ఈ కలను నిజం చేసుకుంటాను..”

ఆమెను పొదివి పట్టుకొని చెవిలో గుసగుస లాడాను.

“నాకైతే ఎలాంటి అనుమానం లేదు.టెంత్ నుండీ నువ్వంటే నాకు యిష్టం .బెంగాలీ బాబులా తమరు సీరియస్ టైపు కదా?

అందుకే నా ప్రేమను నాలోనే దాచుకున్నాను. నిర్మల నడుగు నీ గురించి నేను షేర్ చేసుకున్న నా మనో భావాల్ని డైరీ లా చెప్పేస్తుంది. మన కులాలు ఒకటే కదా ? అంతస్తులు అడ్డు పడతాయనుకోను. డిగ్రీ కంప్లీట్ చేసి ఏ హైదరాబాదో చెక్కేసి..ఉద్యోగాలు చేసుకుంటూ పెద్దలకు చెప్పి ..”

పెళ్ళి ప్రసక్తి రాగానే సిగ్గుల మొగ్గై..ఆగిపోయింది.

“మరి అప్పటి దాకా మన విషయం..మనలోనే దాచుకుందాం.”

నా మాటలకు తను

“ఒక్క నిర్మలకు తప్ప.అది నా బెస్ట్ ఫ్రెండ్.ఎవరికీ చెప్పదది.”

యెన్ని సార్లు ముద్దులు పెట్టుకున్నా..దాహం తీరడం లేదు.

“అమ్మాజీ !నీ పెదాల సాక్షిగా..ప్రమాణం చేస్తున్నాను..నువ్వే నా భార్యవి. “ గట్టిగా హత్తుకుంటున్న నన్ను..వారిస్తూ..

అబ్బాయి గారు ఆవేశంలో ఉన్నట్లున్నారు.ఏదైనా పెళ్ళి తర్వాతే.

నా చెవి కొరికి టాటా చెప్పేసింది. మేం అనుకున్నట్లు మా ప్రేమ విషయం మా లోనే దాగిపోలేదు. ఫైనల్ ఎగ్జామ్స్ అయిపోయాయి. ఓ వేసవి రోజున దుమారం మొదలై పోయింది.

కబురు చేస్తే వాళ్ళ ఇంటికి వెళ్ళాను.

అమ్మాజీ హిస్టీరియా వచ్చినట్లు..ప్రవర్తించింది.

“నీ మొఖానికి నన్ను ప్రేమించే ధైర్యమొచ్చిందా?అసలు నువ్వో మనిషివేనా? ఏమాత్రం అభిమానమున్నా.. తిరిగి నాకు కనిపించకు. కనిపించావా ? నీ ముందే బందర్ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకుంటాను. గెటౌట్ అండ్ గెట్ లాస్ట్.”ఏం జరిగిందో అర్థం కాని నేను శిలా ప్రతిమ నయ్యాను.

అమ్మాజీ అమ్మా నాన్నలతో బాటు ఊరు ఊరంతా నన్ను అవమానించి నట్లు చూస్తుంటే తట్టుకోలేక ఆ రాత్రికి రాత్రే పూరు

వదిలేశాను.    "ఆ రోజే ఒట్టు పెట్టు కున్నాను.చచ్చినా జీవితంలో ఆ ఊరినికానీ..అమ్మాజీ ముఖాన్ని కానీ చూడకూడదని."

******

ఆలోచనల మధ్య అక్కడికి ఎప్పుడు వచ్చానో ..అలవాటైన పాదాలు అమ్మాజీ స్టడీ రూం ముందుకొచ్చి ఆగిపోయాయి.

తలుపు తెరిచే వుంది.లోపలి నుండి సన్నగా ఏడుపు.అమ్మాజీ కంఠాన్ని పోల్చుకున్నాను.నిర్మల సముదాయిస్తోంది.

"నిమ్మీ! రవిబాబును    నేను యెంతగా అవమానించానో నీకు తెలియదు.అతనీ ఊర్లోనే ఉండుంటే మా అన్నయ్య తనను ఈ పాటికి చంపేసి ఉండే వాడు.తన క్షేమం కోసమే అంతగా అవమానించాను.అనరాని మాటలన్నాను .నేనెంత పాపాత్మురాలినో.."

దుఖం తో అమ్మాజీ కంఠం మూగ పోయింది.

"నువ్వూరుకోవే..నేను రవికి లెటర్ రాస్తాను...తన అడ్రస్.."

"ఆపని మాత్రం చేయకు..ఈ జన్మలోనా పాపిష్టి ముఖాన్ని    రవి చూడకూడదు."

అప్పుడు చూసాను తన ముఖాన్ని.

అందమైన తన ముఖం సగం కాలిపోయి..వికృతంగా..

యెక్కడో డైనమైట్..పేలిన శబ్దం..యెక్కడో కాదు నా గుండెల్లోనే.ఆమె    దుస్థితికి కారణం నేను. ప్రేమను అర్థం చేసుకోలేని    నేను ఓ అల్పజీవిని .పిరికిపందని .

“నువ్వసలు కుంపటి మీద యెలా పడ్డా వే..నా మీద ఒట్టు..కధలు మాని యిప్పుడైనా నిజం చెప్పవే!”

నేను రవిని అవమానించి పంపినా..మా దున్నపోతు అన్నయ్య రోజూ రవిని అసహ్యంగా తిడుతూ..నన్ను రెచ్చ గొడుతూ

వుంటే ..నేనూ తిరగబడ్డాను .. “ఎస్.. రవే ..నా భర్త..తనతో కాపురం కూడా ..చేసాను ..దమ్ముంటే నన్ను చంపరా పశువా! ..అన్నాను. ఏం ?నా రవిని వాడు తిడుతుంటే భరించాలా ? “

“వాడు నీ అందం చూసేగా ప్రేమించింది.అదే లేకపోతే ..?

తిడుతూ ..బలవంతంగా నా ముఖాన్ని కుంపటిలో ..”

అమ్మాజీ ..అని దిక్కులు పిక్కటిల్లేలా అరవాలనుకున్నాను ..అంతకంటే వేగంగా పోయి ఆమెను నా అక్కున చేర్చుకున్నాను .కాలిపోయిన ఆమె ముఖం మీద లాలనగా నా పెదాలు .ఆమె కన్నీటిని నా పెదాలతో తుడిచేసాను .

నిర్మల ఏదో చెప్పబోతుంటే నమస్కరించి .. అమ్మాజీ చేయి పట్టుకొని పొలాలకు అడ్డంగా .. తెల్లవారకముందే గమ్యం చేర్చే బస్సు పట్టుకోవాలని పరుగులు తీసాను.




"హేయ్ రేవంత్ !ఏంటి ఇక్కడ ?" ప్రధాన సంపాదకుని కాబిన్ లోకి అడుగిడగానే అక్కడ కూర్చుని ఉన్నాతన్ని చూసి ఆశ్చర్యపోతూ అడిగాడు జయకర్.

సమాధానం చెప్పకుండా మొహం తిప్పుకున్న వాడిని వదిలి బాస్ వైపు చూసాడు. ఆయన కోపంగా లాప్ టాప్ ను తిప్పి, "ఈ క్లిప్పింగ్ ఎందుకు టెలికాస్ట్ చెయ్యలేదు?" అన్నాడు.

స్క్రీన్ వైపు తీక్షణంగా చూస్తున్నాడు జయకర్. ఎక్కడో చిక్కుకుపోయిన ఆవు, దూడా వరద ఉధృతికి తెగినగట్టు మీంచి ఒకదాని తరువాత ఒకటి మెల్లగా నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్నాయి. ముందు గట్టు మీద తరవాత నీటి ప్రవాహంలో మునిగిపోయే వరకు మొత్తం పదినిమిషాల ఫుటేజి. మొన్న టి తుఫాను అప్పుడు కవరేజికి వెళ్లిన రేవంత్ చిత్రీకరించి పంపించిన వీడియో అది. వార్తా ఛానల్ ఫీచర్స్ ఎడిటర్ గా ఏది ప్రసారం చెయ్యాలో నిర్ణయించే అధికారం జయకర్ కు ఉంది. తాను తీసిన దానిని చూపించలేదని ఫిర్యాదు చెయ్యడానికి రేవంత్ అక్కడకు వచ్చాడని అప్పుడతనికి అర్థం అయ్యింది.

"చెప్పండి జయకర్ ! వై డిడ్ నాట్ యూ ఎయిర్ థిస్ ?" కాస్త గట్టిగానే అడిగాడు ప్రధాన సంపాదకుడు ఈ సారి. "కమాన్ గివ్ మీ వన్ డామ్ గుడ్ రీసన్ ఫర్ నాట్ అప్లోడింగ్. ఏమి చేస్తుంటావయ్యా నువ్వు? అసలు చూసావా ఈక్లిప్పింగ్? చెప్పూ ... " నీళ్లు

నములుతూ ఏదో చెప్పబోయాడు, ఇంత లోనే "ఇప్పుడు రేవంత్ రిజైన్ చేసి వెళ్లిపోతానంటున్నాడు. ఏమి చేయమంటావు?" అన్నాడు.

"అదీ...... అలా ఎందుకు ...... " అంటూ ఏదో చెప్పబోయాడు జయకర్.

" ఏంటీ ? ఇది ఆ టైములో జనాల్లోకి వెళ్ళితే ఎంత ఇంపాక్ట్ క్రియేట్ చేసేదో తెలుసా? మన బులెటిన్ల కి ేటింగ్ పెరిగేది కదా ?ఎందుకు తీసెసావు?"

"నేను ఫేసుబుక్ లో పెడితే 700 లైకులు వచ్చాయి సార్. మా ఫ్రెండ్స్ అందరూ వ్యాట్ సాప్ గ్రూప్స్ లో షేర్చేశారు. రేపు మన బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ వాళ్ళ సమ్మిట్ లో తప్పకుండా బహుమతి నాకే వస్తది సార్. అది మన చానలుకి పేరు తీసుకొస్తది కదా ? నేను ఎంతో కష్టపడి తీస్తే మీరు అసలు వెయ్యకుంటే ఎట్లా సార్? నాకు పేరెలా వస్తాది ? అందుకే ఎళ్లిపోతా" అప్పటి వరకూ మౌనంగా ఉన్నా రేవంత్ నోరు విప్పాడు.

"చెప్పు - అతనికి ఏం సమాధానం చెప్తావో చెప్పు" అన్నాడు ప్ర. సం . నోరు ఎత్తలేదు జయకర్. కాసేపు చూసి , "రేవంత్... నువ్వు వెళ్లనవసరం లేదు. నీకు స్పెషల్ ఇంక్రిమెంట్ కోసం యాజమాన్యానికి సిఫారసు చేస్తాను. నువ్వు రాజీనామా వెనక్కి తీసుకో" అని

"జయకర్.... అచ్ గదుల్లో కూర్చొని రోజంతా ఆలోచించి ఆనాటి విశేషాల గురించి మీరు ఎంతో గొప్పగా చెప్పవచ్చు కానీ స్వయంగా ఫీల్డ్ లోకి వెళ్లి ఆ క్షణం అక్కడి పరిస్థితిని యధాతథంగా అందించడం ఎంత కష్టమో మీకు తెలియదు. అందుకనే ఇలాటి ఫోటో జర్నలిస్టులు పడే ఇబ్బందులు మీకు తెలియవు. ఇంకెప్పుడూ ఇలాటిది జరగనివ్వకండి. వెంటనే మొన్నటి తుఫానులో జరిగిన విధ్వంసం అని ఒక అరగంట ప్రోగ్రాం తయారుచేసి ఈ క్లిప్పింగును మార్చి మార్చి రోజంతా ప్రసారం చెయ్యండి. దీనిని జనాల్లోకి తీసుకెళ్లడం మీ బాధ్యత. ఇక వెళ్ళండి." అన్నాడు ప్ర. సం. సంతోషంగా రేవంత్, నిర్వేదంతో జయకర్ బయటకు నడిచారు.

* *

*

ఆఫీసు బయట ఉన్నా టీ కొట్టు ముందు టేబుల్ మీద కూర్చుని పక్కవాళ్లతో ఏదో చెప్తున్న రేవంత్ - నీరసంగా బయటకొచ్చిన జయకర్ ను అస్సలు పట్టించుకోలేదు. వాళ్ళని దాటుకు వెళ్లి టీ తీసుకొన్న జయకర్ ఎదురుగా ఉన్న ఇంకో టేబుల్ మీద కూర్చుని ఒక్క గుక్క వేసి చేతిలోని కప్పును రేవంత్ వైపుకు విసిరాడు. ఓరకంట అతన్ని గమనిస్తుండటం మూలానో ఏమో, పక్కకి ఒరిగి తప్పించుకున్న రేవంత్, ఒక్క ఉదుటన లేచి మీద కొచ్చాడు. పక్క వాళ్ళు అతన్ని జబ్బ పట్టి ఆపారు.

"నీతో కొంచెం మాటలాడాలని అలా చేసాను సోదరా . నేను చెప్పేది విను" అంటూ అతని రెండు భుజాల మీదా చేతులేసి కూర్చో పెట్టి, తానూ పక్కనే కూర్చున్నాడు జయకర్.

"ఇప్పుడు నేను కప్పు విసరంగానే నువ్వు పక్కకు ఒరిగావు చూడు దానినే రిఫ్లెక్స్ యాక్షన్ అంటే ప్రతిస్పందన అంటారన్న మాట. వెంటనే లేచి నా మీది కొచ్చావు చూడు అది ప్రతిచర్య - ఇవి మనిషి లక్షణాలు. కాని

నిస్సహాయంగా నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న మూగ జీవాల్ని నీ కెమెరాలో బంధిచడం ఉందే అది అమానవీయం. మనిషిగా ముందు నువ్వు స్పందించాలి ఆపై అక్కడ జరుగుతున్న నష్టాన్ని నిలువరించే ప్రయత్నం ప్రతిచర్యగా చేపట్టాలి" అర్థం కాక చూస్తున్న రేవంత్ ను చూస్తూ, " అంటే గట్టు తెగి మెల్లగా నీళ్ళ ల్లోకి జారిపోతున్న జీవాల్ని చూసి ముందు నువ్వు అయ్యో అనాలి. ఆ తరువాత నీ చుట్టు పక్కల వాటిని కాపాడగలిగేందుకు ఉన్న అవకాశాల కోసం చూడాలి. నీకు ఈత వస్తే ప్రవాహంలోకి దూకి ఆ పశువుల్ని ఒడ్డుకు లాగే ప్రయత్నం చెయ్యాలి. అంతే కాని నీ కంటికి ముందు కెమెరా అడ్డు పెట్టుకొని, ఆసరా కోసం ముందుకు చాచాల్సిన చేతుల్ని లెన్స్ తిప్పుతూ రకరకాల యాంగిల్స్ లో అగుపడినంత వరకూ వాటి మరణయాతన చిత్రీకరించడం కోసం ఉపయోగించడం హేయం" నిష్కర్షగా మాటలాడుతున్న జయకర్ ను చూసి తలదించుకున్నాడు రేవంత్.

ఇందాక తాను విసిరిన కప్పులోంచి చిమ్మి మీద పడిన టీ చుక్కల్ని తుడుచుకుంటున్న వాడిని అనునయంగా చూస్తూ, "నేను యూనివర్సిటీ నుంచి బయట కొచ్చాక ఢిల్లీలో ఒక జాతీయ పత్రికలో జాయిన్ అయ్యాను. అక్కడి కోట్లా మైదానంలో ప్రతి ఆదివారం క్రికెట్ ఆడేవాళ్ళం. అప్పట్లో పాకిస్తాన్ దేశ క్రికెట్ జట్టు భారత పర్యటనను వ్యతిరేకిస్తూ కొందరు ఓ రోజు అర్ధరాత్రి పిచ్ నితవ్వడం మొదలెట్టారు. మా పాత్రికేయులకి సమాచారం అందితే కెమెరాలు తీసుకొని వెళ్లాం. అందరూ దూరం నుంచి ఆదృశ్యాల్ని ఫోటో తీస్తుంటే, ఎప్పుడూ అక్కడ ఆడుకొనే నేను చూస్తూ ఉండలేక అడ్డం వెళ్ళాను. వాళ్ళు నన్ను కూడా కొట్టినా ఉద్యోగం కూడా తీయించి వేశారు. తరవాత మా ప్రొఫెసర్ దయవళ్ళ అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ లో భారత ప్రతినిధిగా పని చేసాను. ఆ ఏడాది ఉత్తమ స్టిల్ ఫోటోగ్రాఫ్ అవార్డు కోసం హాంగ్ కాంగ్ నుంచి అనుకుంటా ఒక ఫోటో వచ్చింది. అక్కడి ఫ్లైఓవర్ మీది నుంచి పడిపోతున్నా బస్సు ఫోటో అది. భయంతో హాహాకారాలు చేస్తున్నా ప్రయాణికులు, గాల్లో ఉన్న బస్సు ఇది చిత్రం. అది ఆ ఏడాది ప్రపంచ ఉత్తమ ఛాయాచిత్రంగా బహుమతికి ఎన్నుకోబడింది. దానిని వ్యతిరేకిస్తూ ఆ సంస్థకు రాజీనామా చేసి వచ్చేసాను. ఆపదలో ఉన్న సాటి మనిషిని చూసిన వాడికి ఏమి చెయ్యాలా అనిపించాలి గాని, ఏ అంగెల్లో ఫోటో తియ్యాలా అనే ఆలోచన రాకూడదు అనేది నా వాదన. ఆ మధ్య లాతూర్ భూ కంపంలో శిధిలాల మధ్య చిక్కుకొన్నా ఒక

చిన్నారి విగత శరీరాన్ని తీసి పంపారు మన వాళ్ళు - నేను వెయ్యలేదు. అన్ని పత్రికల్లో వచ్చింది మన దానిలో లేదని సంపాదకుడు గొడవ చేశాడు. ప్రాణాలు కోల్పోయి, కనుగుడ్లు కుక్కలు పీక్కు తినేసిన

ఆ బుజ్జాయికి చేతనైతే సమాధి కట్టించమన్నాను. ఇదిగో కొత్తగా పెట్టిన మన ఛానల్కి వేసేసారు నన్ను. ఇలా నాకు ఎదురైన సంక్లిష్ట సందర్భంలో మనిషిగా రియాక్ట్ అయ్యానే కాని ఎవరిమీదా ద్వేషమో, దురభిప్రాయమో కాదు. మొన్న నువ్వు పంపిన వీడియో విషయంలో కూడా అంతే. నీలోని ఆ మనిషితనాన్ని మేల్కొల్పమని చెపుదాం అనుకొన్నా - ఈ లోగానే నువ్వు కంప్లైంట్ చేసేసావు " అని అనునయంగా భుజం తట్టాడు.

"నిజమే అన్నా! నీటిలో కొట్టుకు పోతూ ఆ ఆవు చుసిన చూపు నాకింకా గుర్తువుంది. ఏదో అందరూ మెచ్చుకుంటారని ఆశ పడ్డానుగానీ...." అంటూ ఆగిపోయాడు రేవంత్.

"చూడు తమ్ముడు, అక్కడ మన ఆఫీసు గేటు ముందు ఉన్నా చ్చ్ కెమెరా ఇందాక ఇక్కడ జరిగినదానిని రికార్డ్ చేసే ఉంటది. కానీ అది ఏమైనా చెయ్యగలిగిందా ? లేదే. నేను గ్లాసు విసరంగానే నీకు అటు పక్కన కూర్చున్నాతడు నిన్ను పక్కకు తోసాడు, ఇటు పక్కన కూర్చున్నవాడు చెయ్యి అడ్డు పెట్టాడు. అదీ ప్రచలనము. ఆ ఆవు స్థానంలో మనిషిని ఊహించుకో, తోటి మనిషిగా ఆ ప్రమాదం నుంచి రక్షించడానికి నువ్వేదో చేస్తావని నీ మీద గంపెడు ఆశ పెట్టుకొని, కొట్టుకు పోతూ సహాయం కోసం ఎంత అరిచేవాడో కదా? నువ్వు మాత్రం వీడియో బాగా రావాలని నీ కెమెరా లెన్సు తిప్పుతుంటే నిన్ను ఎంత నిందించే వాడో ఆలోచించు, నిన్ను అలాటి ఆత్మాక్షోభ నుంచి రక్షించాలనే ఇలా చేసాను" సాలోచనగా తల ఆడిస్తున్నాడు రేవంత్.

" ఇప్పుడు ఏంతో ఎత్తుకు ఎగిరే డ్రోన్లు, ఏంతో దూరంలోని దృశ్యాన్ని చక్కగా చూపించగలిగే లెన్స్ కెమెరాలు అందుబాటులో కొచ్చాయి కాని అవి కేవలం అక్కడి ప్రమాదాన్ని మాత్రమే చూపిస్తాయి ఇంకేమీ చెయ్యలేవు - మరి మనిషిగా నిన్ను నువ్వు వాటినుంచి వేరుచేసుకొని నిలబడాలంటే వెంటనే ప్రతిస్పందించాలి. నువ్వేదో చేసేస్తావని కాదుగానీ, యాంత్రికంగా నిలిచిపోకుండా - మనిషిగా అప్పటికప్పుడు అదాటున నీలో చలనం కనపడాలి. అదీ చైతన్యశీలత. నేనొక్కడినే ఏమి చేస్తాను, రికార్డు చేస్తే లోకానికి తెలియ చెప్పగలను లాంటి ఊకదంపుడు మాటలు కాదు ఏదో ఒకటి చెయ్యాలి అని నీలో కదలిక కనపడాలి. చెయ్యి ముందుకు చాచాలి, అడుగు ముందుకు పడాలి"

"అర్ధం అయ్యింది అన్నా! " అన్నాడు స్థిరంగా రేవంత్.

"మొన్న చౌరస్తాలో లారీ గుద్ది మరణించిన మన గుమాస్తాకు జరిగిన ప్రమాదాన్ని అక్కడి హైమాస్ట్ లైటుకు ఉన్నా సీసీ కెమెరా

చాలా క్లియర్గా రికార్డు చేసింది. దానిని మనం ఒక్క సారి చూపిస్తే స్థానిక టీవీ ఛానల్ వాళ్ళు రోజంతా పదే పదే వేశారు. ఆ కుటుంబం దాన్ని చూసి ఎంత బాధ పడ్డారో తెల్సా? వాళ్ళ అమ్మ ఫోన్ చేసి, మావాడు ఒక్కసారిగా పోయాడు, మీరు మమల్ని పదే పదే చంపుతున్నారు అని గొడవ చేస్తే అప్పుడు ఆపారు. ఇవన్నీ నీకు చెప్పి నీలోని మనిషిని మేల్కొల్పాలనుకొన్నా అంతే" అని చెప్పి ముందుకు నడిచిన జయకర్తో జత కలిసాడు రేవంత్..